

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 23, నవంబర్ 2023 16 పేజీలు


## ఎన్నికల నిర్వహణలో పిఓలదే కీలకపాత్ర



శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక


*మరిపెడ,నవంబర్22,ప్రభాతవార్త*

త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని వారు బాధ్యతగా, నిబద్ధతతో, పిఓ, ఏపిఓలు సమన్వయంతో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, కళా శాలలో, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేపట్టాల్సిన ఎన్నికల విధులపై

16లో..

# నిరంకుశ దోపిడి పాలనను... తరిమికొట్టాలి

- అవినీతి రహిత తెలంగాణ కోరుకుంటున్నా
- తూర్పులో కాషాయ జెండాను ఎగుర వేద్దాం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్



2 పేజీలో...

*పోచమ్మ మైదాన్, నవంబర్ 22, ప్రభాతవార్త*

అవినీతి రహిత తెలంగాణను తాను కోరుకుంటున్నానని, ఇందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేసి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. బుధవారం బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మహానగరంలోని హంటర్‌రోడ్డులో బిజెపి ఏర్పాటు చేసిన ప్రచార సభలో ఆయన ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, పశ్చిమ అభ్యర్థి రావు పద్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రషం కోసం 1200 మంది బలిదానం అయ్యారో వారి స్ఫూరినతని కొనసాగిస్తానని, తెలంగాణలో బిజెపితో పాటు జనసేన పార్టీ సేవలు అవసరం అనిపిస్తుందన్నారు. బిసి బిడ్డను సిఎంగా చూడాలని బిజెపి కోరుతునన అజెండాలో తాను కూడా ఒకడినని, ఆంధ్ర నాకు జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మ ఇచ్చిందన్నారు. తెలంగాణలో కనీసం తాగునీరు లేని తండాలను గతంలో తాను గుర్తించినట్టు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఒతండాలో తాను బోరుబావి వేయించినట్టు తెలిపారు. వరంగల్ తూర్పు, పశ్చిమ బిజెపి అభ్యర్థులను ఖచ్చితంగా గెలిపించుకుంటామన్నారు. ఇక నుండి మీ కష్టసుఖాల్లో నేను పాలు పంచుకుంటానని, అవినీతి రహిత తెలంగాణను తాను కోరుకుంటున్నానని, గద్దర్‌తో కలిసి సామాజిక తెలంగాణ సాధించాలనుకున్నా అన్నారు. మోడీ తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిగా



వివరాలు 2 లో..

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

- మంత్రి ఎర్రబెల్లి ప్రచారానికి ప్రజావెల్లువ
- ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవని అది కేవలం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం జనగామ జిల్లా, దేవరుప్పల, కొత్తకాలనీకి చెందిన బాషిపాక కొండయ్య, ఉప్పల నర్సయ్య, రవి....

## శాసనసభ ఎన్నికలను..... ప్రశాంతంగా నిర్వహించాలి

2 లో..

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తపట్నాయక్



*ప్రభాతవార్త- సుబేదారి:*

జిల్లాలో శాసన సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వ హించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్దతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం, న్యూడిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమీషన్ ధర్మేంద్రశర్మ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ నిర్వాహణ కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా జిల్లాల వారిగా కలెక్టర్లను

## పోలింగ్... శిక్షణ బాధ్యతగా భావించాలి



8 లో..

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య



16 పేజీలో...

## పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాం

- 27నాటికి ఓటరు గుర్తింపుకార్డుల పంపిణీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య

# నిరంకుశ దోపిడీ పాలనను తరిమి కొట్టాలి

మొదటి పేజీ తరువాయి :

హామీ ఇచ్చారు. ఇప్పటికే 31 మంది ఓబిసిలను కేంద్ర మంత్రులుగా నియమించారు. గద్దర్ తన ఆశయాలు నెరవేరే క్షణం ఇపుడు సాకారం అవ్వబోతుందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే ఓరుగల్లు భద్రకాళి వారికి మొక్కులు తీర్చుకుంటానని అన్నారు. తెలంగాణ తన గుండె చప్పుడు అని ఆ మాట వింటే చాలు తన రోమాలు నిలుచుంటాయన్నారు. అందుకు జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా





ప్రారంభించానని తెలిపారు. రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొంటున్న తాను తెలంగాణ ప్రజల కోసం ఎంతకైనా తెగిస్తానన్నారు. నా అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నాడని అన్నారు. మోడీ మనకు బిసి సిఎం హామీ ఇచ్చాడన్నారు. మా అన్నయ్య, నేను 2009 నుంచి (బిసి సిఎం) ఈ లక్ష్యం కోసమే పోరాడు తున్నా మన్నారు. ఈ సమావేశంలో పశ్చిమ, తూర్పు అభ్యర్థులు రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్‌రావులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎలు, పార్టీ నాయకులు, జనసేన నాయకులు, అభిమానులు పె ద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జనసేన అధినేతతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు పోటీ పడ్డారు. పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిజెపి, జనసేన రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయ కులు, ముఖ్య నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ గెలుపుకు నాంది

మొదటి పేజీ తరువాయి :



నర్సయ్య, రవి, యాదగిరి, బాబు, చింత సైదులు, తదితర 30 మందికి పైగా నాయకులు దయాకర్‌రావుని ఈ ఎన్నికల్లో ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మద్దతు తెలిపారు. తొర్రూరు పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రముఖ వ్యాపారవేత్త కుందూరు రామకృష్ణారెడ్డి షష్టిపూర్తిలో పాల్గొని మాట్లాడుతూ రెడ్డి సోదరులు కష్టసుఖాల్లో నేనెప్పుడు వారి వెన్నంటే ఉన్నారని పాలకుర్తి నియోజకవర్గంలో 90 రెడ్డి, ప్రజలు నాకు తెలిసిన వారే నేనెప్పుడూ వారితో ఆత్మీయ సంబంధాలను కలిగి ఉంటానని అన్నారు. చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన పాలకుర్తి నియోజకవర్గంలో దేవాలయాలను కాంగ్రెస్ ఎప్పుడు పట్టించుకున్నది లేదన్నారు. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి తన మయాంలో సన్నూరు వెంకటేశ్వరస్వామి, వాల్మిడి



దేవాలయం సోమేశ్వరస్వామి టెంపుల్, ఇంకా నియోజకవర్గంలోని చాలా దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నాని తెలిపారు. అలాగే తనపై ఏ ఒక్క అవినీతి మచ్చలేదని భూకబ్జాలు, రౌడీ ఇజంలాంటివి తనకు అసలే తెలియదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తూ రెడ్డి సామాజిక వర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయ దారులే రైతునే రాజును చేయాలన్నది కేసిఆర్ లక్ష్యమని అందుకే రైతుబందును ఎకరాకు పదివేల నుంచి 16వేలకు వడ్లు కూడా 500 నష్టంతో అయినా సరే రెండు వేల మద్దతు ధర ఇచ్చుకుంటున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధిలోనూ సంక్షేమం లోనూ అన్ని రకాలుగా అన్ని వర్గాలకు న్యాయం చేసే మన టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని, మన మందరం కూడా ఓటు వేసి మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన కోరారు.

### గిరిజనుల సంక్షేమానికి బిఆర్ఎస్ పెద్దపీట....

గిరిజనుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పెద్దపీట వేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గిరిజన సమన్వయ ఆత్మీయ సమ్మేళనంలో ఎర్రబెల్లితో పాటు, సత్యవతిరాథోడ్ పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన గిరిజన ప్రజలు టిఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమంలో సాంస్కృతిక నృత్యాలు, పాటలతో జానపద కళాకారులు అలరించారు. గిరిజనులను ఉద్దేశించి మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కేసిఆర్‌కు ముందు తండాల పరిస్థితి ఏంది..? ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేయా లని ఆనాడు తాగునీళ్ల కోసం ఎంత కష్టపడ్డారో మీకు తెలుస న్నారు. ఇవాల త్రాగునీటి కష్టాలు లేవని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి మంచినీళ్ల ఇస్తున్నామన్నారు. 2009 మ్యానిఫేస్టోలో తండాలను గ్రామపంచాయతీలు చేస్తామని పెట్టిందని మరిచేసిందా అని ప్రశ్నించారు. సీఎం కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారన్నారు. విద్యా ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్‌కల్పించారన్నారు. రిజర్వేషన్లతో ఎంతో మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు ఇంజనీర్లయ్యారన్నారు. మళ్లీ కేసిఆర్ వస్తే గిరిజన బందు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు కొత్తవి కట్టుకుంటున్నామని అలాగే ఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్ కార్డు ఉన్న వారికి సన్నబియ్యం ఇస్తామని, గ్యాస్ సిలెండర్ రూ.400 ఇస్తామన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ఒకవైపు ఉంటే మాట తప్పని కేసిఆర్ ఒక వైపు ఉంటారన్నారు. మీరంతా సేవాలాల్, కొమురం భీమ్ వారుసలని అందరు సరైన ఆలోచనలు చేసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీనాయక్, రాజేష్‌నాయక్, కౌలునాయక్, నెహ్రూ, సరస్వతి, బుల్లి, జాటోతు ప్రవీణ్, సంతోష్, సురేష్,పాల్గొన్నారు.





# శాసన సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి :



ఆయా జిల్లాల వారిగా కలెక్టర్లను వివరాలు అడిగితెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమీషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమీషనర్ నితీష్, వ్యాస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు.

# హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా చొల్లేటి కిరణ్

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఉమ్మడి వరంగల్ జిల్లా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్య క్షుడు వరంగల్‌కు చెందిన చొల్లేటి కిరణ్ నియ మించారు. నేషనల్ వర్కింగ్ ప్రెసి డెంట్ ఆరుట్ల అంజిరెడ్డి, సోషల్ ట్రేజరర్ కృష్ణ బైకెన్ హైదరాబాద్‌లో ఇందుకు సంబందించి నియమకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చొల్లేటి కిరణ్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మానవ హక్కులకు మాత్రం భంగం కలిగినా తన వంతుగా వారికి న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేశారు.

# వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ..ఎఈఓ సత్యప్రకాష్

ఖిలా వరంగల్ నవంబర్ 22 ప్రభాతవార్త:

ఖిలా వరంగల్ మండలం 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో ఎఈఓ సత్యప్రకాష్ రైతుల తో కలిసి వానాకాలం వరి ధాన్య పు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వరి ధాన్యం మద్దతు ధర సన్న రకపు ధాన్యానికి 2203 రూపాయలు, దోడ్డు రకం వరి ధాన్యానికి 2183 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగింది. రైతులు గమనించి గ్రామంలోనే ధాన్యం అమ్ముకునే సౌకర్యం కలదని తెలిపారు. కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న వారు తుమ్మ రవిందర్ రెడ్డి, సోల్తి భూమాత రామస్వామి, వేమనరెడ్డి బాస్కర్ రెడ్డి, ముత్యాలు, జున్న ఎల్లయ్య, అకరాపు మోహన్ బాబు, సోల్తి నరేందర్ గౌడ్, సమ్మయ్య భువనగిరి యాదగిరి, అకరాపు స్వామి, సమ్మక్క, సోల్తి అభినేత్రి, మచ్చిక రాజు, రవిందర్ రెడ్డి, రవికుమార్, ఎసేబు, అఖిల్, వెంకన్న, కందిక ప్రకాశం తదితరులు పాల్గొన్నారు,...



# వృద్ధురాలు హత్యకేసును చేదించిన పోలీసులు

**జఫర్‌గడ్, నవంబరు 22 ప్రభాతవార్త :** జఫర్‌గడ్ మండలంలోని తీగారం గ్రామానికి చెందిన ముస్కు రాంనర్సమ్మ హత్యకేసును జఫర్‌గడ్ పోలీసులు ఒకేరోజులో ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో వర్ధన్నపేట ఏసీపీ రవిచంద్ర వారిని అభినందిoచారు. ఈసందర్భంగా స్థానికపోలీస్ స్టేషన్‌లో ఏసీపీ రవిచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీగారం గ్రామానికి చెందిన సింగిరెడ్డి రవిని అరెస్టుచేసి విచారణ చేపట్టగా నేరం అంగీకరించినట్లు తెలిపాడన్నారు. గత కొద్దిరోజుల నుంచి మృతురాలు రాంనర్సమ్మ నిందితుడు రవిని దుర్భాషలాడుతుండడంతో ఆమెపై కసిపెంచుకొని సోమవారం రాత్రి ఆమె ఇంట్లోకి ప్రవేశించి వృద్ధురాలును కత్తితో హత్యచేసి ఎవరికి తెలియకుండా తిరిగి ఇంటికి వెళ్లి పడుకున్నాడని తెలిపారు. కాగా, రాంనర్సమ్మ కుమార్తె అనుమానించి పోలీసులకు చేసిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సింగిరెడ్డి రవి నేరం అంగికరించడంతో అరెస్టు చేసి అతని ఇంటినుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, సింగిరెడ్డి రవిపై 2004లో అతని రెండవ భార్యను వరకట్నం కోసం చంపిన కేసుకూడా ఉందన్నారు. రాంనర్సమ్మ హత్యకేసును 24 గంటల్లో చేధించిన వర్ధన్నపేట సీఐ ఎస్. శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, సిబ్బందిని అభినందించారు.



# మేడారం కళ్యాణకట్టలపై నిర్లక్ష్యమెందుకో..?

**-కూలిన కళ్యాణకట్టలను కన్నెత్తి చూడని నిర్లక్ష్యం -ఎండోమెంట్ అధికారుల పరాకాష్టకు నిదర్శనం ఈ పనులే -ఎండలోనే తలనీలాల మొక్కులు ఇస్తున్న భక్తులు**

**-రోజు రోజుకు పెరుగుతున్న మహాభక్తులు**

**మేడారం, ప్రభాతవార్త :** కూలీల కళ్యాణకట్టల మరమ్మత్తులపై నిర్లక్ష్యమెందుకోనని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తలనీలాలు (పుట్టు వెంట్రుకలు) సమర్పించుటకు గత ఏడాది లక్షలాది రూపాయలతో జంపన్ననవాగు ఒడ్డున దేవాదాయ శాఖ ద్వారా వీటిని నిర్మించారు. కానీ ఈ ఏడాది వర్షాకాలంలో కుండపోత వర్షాలు కురిసాయి. జంపన్నవాగు పొంగి ప్రవహించడంతో వరద తాకిడికి కళ్యాణకట్టలు కూలాయి. కొన్ని ఇండ్లకు పైన గల రేకులు కొట్టుకుపోయాయి. దీంతో భక్తులకు నీడ లేకుండా పోయిందంటున్నారు. ఎండకు ఎండునతూ, వర్షానికి తడుస్తూ తలనీలాలు సమ ర్పించు కుంటున్నామని భక్తులు అంటున్నారు. నీడలేక జంపన్నవాగు మెట్లపైనే పుట్టు వెంట్రుకలు ఇస్తున్నామంటున్నారు. అంతేకాకుండా మహిళా భక్తులు బట్టలు మార్చుకునేందుకు గదుల ఏర్పాటు సక్రమంగా తేలేదంటున్నారు.

**-ఎండోమెంట్ అధికారులు పట్టింపులేని తనమే కారణం**

కళ్యాణకట్టల మరమ్మత్తుల పనులను ఎండోమెంట్ అధికారుల పట్టింపులేని తనమే కారణమంటూ ఆరోపిస్తున్నారు. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుంది. లక్షలాది రూపాయలనతో నిర్మించిన వాటిని మరమ్మత్తులు చేపట్టేందుకు పూనుకోవడం లేదంటున్నారు. మేడారంలో విదులు నిర్వహించుటకు హన్మకొండ నుండి మేడారం రావాలంటే అతి కష్టంగా వస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాంటిది భక్తుల సౌకర్యాలను కల్పించేందుకు పట్టించుకోవడం అంటే ఎంత



అదృష్టమోనంటున్నారు. మరమ్మనత్తులు చేపట్టాలంటే డబ్బులు కావాలి ..? మళ్ళీ ఖర్చు పెట్టేందుకు అలాగే ఉంటే అడిగేదెవరో అని ముఖాలు చాటేస్తున్నారు. మేడారం దేవాదాయ శాఖ అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని చాలా మంది భక్తులు ఆరోపిస్తున్నారు.

**-లక్షల నిధులు దుర్వినియోగమేనా..?**

కళ్యాణకట్టలను నాసిరకంగా నిర్మించడం మూలంగా రేకులు కొట్టుకుపోయాయి. మరొక రెండు భవనాలు ధ్వంసం అయ్యాయి. ఎంత పటిష్టంగా నిర్మించారో తెలుస్తుంది. ఈ పనుల్లో అధికారుల వాటాధనం ఎంత పోయిందో అందుకే కాంట్రాక్టర్‌లు మిగిలిన డబ్బులతో నాణ్యత లేని పనులు చేశారని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నేత జంగ హనుమంతరెడ్డి ఆరోపించారు. నతన బృందం పరిశీలించింది. ఈ కళ్యాణకట్టలను మరమ్మత్తులు చేపట్టకపోతే దేవాదాయ శాఖ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

# శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో పూజలు చేసిన జడ్పిటిసి



***జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త***

తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. బుధవారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తోనే సాధ్యమని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం అర్వపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ సునిత రామ లింగయ్య, ఎంపిటిసి కనుకు పద్మ శ్రీనివాస్, నాయకులు కడారి నరేష్, పులిచెర్ల ప్రభాకర్, దావుల గోపాల్, భైరబోయిన పెద్దులు, పులిచెర్ల కృష్ణమూర్తి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదు



***తుంగతుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:*** టిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. బుధవారం తుంగతుర్తి మండలంలోని కొత్తగూడెం, వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి యువకులు, 50కుటుంబాల నుండి రాష్ట్ర నాయకులు శ్రీ తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు గారి ఆధ్వర్య్యంలో మల్లేపాక అవిలేను, చింతకుంట్ల మదుసూదన్, మల్లపాక వెంకన్న, కాసర్ల చిరంజీవి, కాసర్ల సుధాకర్, కాసర్ల సుదర్శన్, మల్లేపాక పరశురాములు, కాసర్ల అశోక్, మల్లేపాక మదు, కాసర్ల నాగరాజు, మల్లేపాక అశోక్, ఉప్పుల లింగన్న, జటంగి కృష్ణ, యువకులతో పాటు వారి కుటుంబాలు, తుంగతుర్తి మండల కేంద్రంలోని మరికొంత మంది యువకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు, యువత, పేదలకు ఏలాంటి న్యాయం జరగలేదన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులు ఉంటే పదేళ్లలో ఎలాంటి నియమాకాలు జరప లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి బాలలక్ష్మి, తుంగతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్, సూర్యాపేట జిల్లా సేవాదల్ యంగ్ బిగ్రేడ్ అధ్యక్షులు కాసార్ల గణేష్, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల సృజన్, తుంగతుర్తి బ్లాక్ ప్రెసిడెంట్ పచ్చిపాల సుమతి, మద్దిరాల మండల్ మహిళా కా ం గ్రెస్ అధ్యక్షురాలు ఎల్లు స్వప్న, తుంగతుర్తి మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పులి సత్తెమ, తుంగతుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు మేడదుల వీరన్న, కొత్తగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల కొమిరెల్లి, గ్రామశాఖ ఉపాధ్యాక్షులు కామ నాగయ్య, కుంచం మైసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి లింగమూర్తి, కాసార్ల రవి, చింతకుంట్ల రాంబాబు, కాసార్ల సైదులు, చింతకుంట్ల రంజిత్, మల్లెపాక వెంకన్న, మల్లెపాక సైదులు, పాల్గొన్నారు.

# యువకుడికి దేహశుద్ధి

***కొండమల్లేపల్లి 22 ప్రభాతవార్త***

మండల కేంద్రంలో రాత్రి వేళ ఆరుబయట నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్, వాహనాలను తీసు కెళ్తున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున స్థానిక పాతూరులో లింగం అనే యువకుడికి చెందిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లి పశువుల సంతలో ద్విచక్ర వాహనం నుంచి స్పేర్ పార్ట్స్ విప్పుతుండగా గమనించిన పలువురు ఆ యువకుడిని పట్టుకోని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసు లకు అప్పగించారు. ఈ విషయమై ఎస్ఐ వీరబాబును అడగగా విషయం దృష్టికి వచ్చిందని సదరు యువకుడిని విచారిస్తున్నామని తెలిపారు.


## ఫార్మాట్ సి-1

(అభ్యర్థి టీవీ మరియు వార్తాపత్రికలలో ప్రచురించడం కొరకు)

క్రిమినల్ కేసుల గురించి ప్రకటన

(WP (సివిల్) నం. 536 ఆఫ్ 2011లో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం 25 సెప్టెంబర్ 2018 ఇచ్చిన తీర్పు ప్రకారం (పబ్లిక్ ఇంట్రెస్ట్ ఫౌండేషన్ & Ors. Vs. భారత ప్రభుత్వం & Anr.)

**అభ్యర్థి పేరు మరియు చిరునామా : దొంతి మాధవరెడ్డి**

నివాసం, ఇ.నం. 4-10, అమీనాబాద్, చెన్నారావు పేట్, వరంగల్ - 506 122

**రాజకీయ పార్టీ పేరు : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ**

(స్వతంత్ర అభ్యర్థులయితే "స్వతంత్రా" అని రాయాలి)

**ఎన్నికల పేరు : తెలంగాణ రాష్ట్ర శాసనసభ**

**నియోజకవర్గం పేరు : 103-నర్సంపేట్**

**దొంతి మాధవరెడ్డి అనే నేను** పైన పేర్కొన్న ఎన్నికలకు అభ్యర్థిని, ప్రజా సమాచారం కొరకు నా నేరచరిత్ర గురించిన వివరాలను దిగువ పేర్కొంటున్నాను.

ఎ) పెండింగ్ క్రిమినల్ కేసులు

| క్ర. సం. | న్యాయస్థానం పేరు | కేసు నం. మరియు తేది | కేసు స్థితి | సంబంధిత చట్టాల సెక్షన్(లు) మరియు నేరాల సంక్షిప్త వివరణ(లు) |
|---|---|---|---|---|
| 1) | గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జ్ నర్సంపేట | FIR.207/2023, PS నెక్కొండ, వరంగల్ | హాజరుకు | IPC 188 సెక్షన్ పబ్లిక్ సర్వెంట్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుకు విముఖత చూపడం |
| 2) | గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జ్ నర్సంపేట | CC NO. 159/2019, FIR NO. 213/2018 PS నర్సంపేట్ | హాజరుకు | IPC 171 (E) సెక్షన్ - లంచం |

బి) క్రిమినల్ నేరాలకు సంబంధించిన విధించిన శిక్ష వివరాలు

| క్ర. సం. | న్యాయస్థానం పేరు & ఉత్తర్వు(లు) తేదీ(లు) | నేరం(లు) & విధించిన శిక్ష వివరణ | గరిష్టంగా విధించిన శిక్ష |
|---|---|---|---|
| 1) | వర్తించదు | వర్తించదు | వర్తించదు |

# ఆదరించి గెలిపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

**భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఏగా ఆదరించి గెలిపిస్తే సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ప్రకటించారు. బుధవారం భూపాలపల్లి ఏరియా లోని కేటికే 1వ గనిలో ప్రచారం నిర్వహించి కార్మికులను కలసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు కార్మిక సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం సింగరేణిలో అధికార పార్టీ జోక్యం పెరిగిపోయిం దని, సింగరేణికి సంబందించిన నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించటం జరిగిందని, కార్మికుల శ్రమతో వచ్చిన డబ్బును అధికార పార్టీ ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తుందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సి న టీబీజీకేఎస్ నాయకులు కేవలం పైరవీలకు పరిమితం అయ్యారని, కేవలం డబ్బు సంపాదనే ద్యేయంగా పనిచేస్తున్నారని, ఈ విషయంలో కార్మికుల వారి పట్ల అసంతృప్తితో ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి సంస్థను ప్రక్షాళన చేసి ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూస్తామని, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయం అందకపోవటంతో ఇతర ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి న దుస్థితి ఏర్పడిందని ఇందుకు సీఎం కేసిఆర్ విధానాలు కారణమని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు మార్పు



కోరుకుంటున్నారని, పదేళ్ల పాలనలో విసిగిపోయారని, ఈ సారి చేతి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి, సింగరేణి మనుగడకు సహకరించాలని గండ్ర సత్యనారాయణరావు కోరారు. ఈ ప్రచారంలో ఏఐటియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భా గురుకులంలో స్వయం పరిపాలన దినోత్సవం



**చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో బుదవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీలు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో సంస్కృతిక పోటీలు నిర్వహించారు. బ

## నమాజీ సర్పంచ్‌కు నాయకుల పరామర్శ



**చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని బోజర్వు గ్రామ మాజీ సర్పంచ్ సుందర్‌ను కాంగ్రెస్ నాయకులు బుదవారం పరామర్శించారు. సుందర్ తండ్రి గుగులోతు దస్రు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాల్లర్పించారు. మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మంచాల సదయ్య, బిల్ల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈర్యనాయక్, బోజర్వు ఉపసర్పంచ్ కుసుమ సతీష్, నూకల సాంబరాజు, రమేష్, వెంకన్న, దర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతుపట్టని ఓటరు నాడి

**-అన్ని పార్టీల మీటింగులకు తరలివస్తున్న ప్రజలు**

**-అయోమయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు**

**-జేబులు నింపుకుంటున్న చోటా నాయకులు**

**(పరకాల-ప్రభాతవార్త)**

నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకులు మీటింగ్‌లు, రోడ్ షోలు, సమావేశాలు ఏర్పాటు చేసినా సభాస్థలి నిండిపోవడంతో ఆహా,ఓహో అనుకుంటూ వారి ఓట్లన్నీ తమకే పడతాయని అభ్యర్తులు భ్రమలో పడిపోతున్నారు.అతో ఓటర్లు వేరే పార్టీ సమావేశాలకు కూడా వెళుతుండటంతో భ్రమలు వదిలి తడబడటం నాయకుల వంతు అవుతుంది.దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఏ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు తమకు అభిస్తేయో తెలియక అయోమయంలో పడుతున్నారు.ముఖ్యంగా చోటా నాయకులకు గాలం వేస్తూ తాయిలాలు ముట్టజెబుతున్నారు.ఎవరికి వారే చోటా నాయకులను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో హడావుడిగా కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు.గ్రామాల్లోని ఓటర్లు మాత్రం చోటా నాయకులపై అసమ్మతి పెరిగి వ్యతిరేక పరిస్థితులు నెలకొంటున్నాయి.దీంతో అభ్యర్థుల్లో ఆందోళన చోటుచేసుకుంటుంది.ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు పథకాలు అగ్నికి ఆజ్యం పోసినట్లు దొరికిందే తడవుగా ప్రజలను పీడించుకుతినడంతో అధికార పార్టీకి ముచ్చెమటలు పడుతున్నాయి.అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొందరు బడా నాయకులు సైతం ప్రతి పనిలోనూ కమీషన్లకు కక్కుర్తి పడిన దాఖలాలు ఉన్నాయి.పార్టీలోనే తిరుగుతూ వెన్నుపోటు పొడిచేందుకు సిద్దంగా ఉన్నారు.ముఖ్యంగా మండల స్థాయి నాయకులు ప్రదాన అభ్యర్థుల నుండి నగదు కాజేసేందుకు సిద్దంగా ఉన్నారు.మనకు ఆయా గ్రామాల్లో అంతా,ఇంతా మెజారిటీ వస్తుందని బురిడీ మాటలు చెప్పి అసంకల్పిత ఓటర్లను చూపించి భారీ మెజారిటీ తమదేనంటూ జేబులు నింపుకుంటున్నారు.మండల స్థాయి నాయకులకు ఏ నాయకునికి ఎంత ముట్టజెప్పాలో తెలియక డబ్బు ఇస్తే పరిస్థితి ఏమిటి,ఇవ్వకపోతే ఏమవుతుందనే సందేహంతో కొట్టుమిట్టాడుతున్నారు.తమ గెలుపు ఓటములపై ఏ మేరకు ప్రబావం చూపుతారనడంలో ప్రధాన అభ్యర్థులు ఆందోళనకర పరిస్థితిలో ఉన్నారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.మండలంలో,గ్రామాల్లో పెత్తనం చేసే నాయకులు అభ్యర్థులు ఇచ్చిన పైకాన్ని ఓటర్లకు కొంత మాత్రమే పంచి మిగిలిన ధనాన్ని వెనకేసుకోవడంలో సిద్దహస్తులు.ఆయా గ్రామాల్లో నాయకులపై నేటికీ నమ్మకం కుదరక పోవడంతో ఆ ఓట్లు వ్యతిరేక ఓటుగా అధిక మొత్తంలో మళ్లించేందుకు ఓటర్లు సిద్దంగా ఉన్నారు.చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా కాసుల కోసం కక్కుర్తి పడి నేటికీ ఆయా స్థాయి నాయకులు అదే పంథాలో వ్యవహరించడంతో వ్యతిరేక ఓటే వైపే మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయి.ఓటర్లు ఎన్నికల సమయానికి నాయకుల తప్పు ఒప్పులను కాచుకున్నప్పటికీ కాసులకు కక్కుర్తి పడ్డా తమ మనసులో ఎవరికి ఓటు వేయాలో ముందే నిర్ణయించుకొని వారు తమ అమూల్యమైన ఓటు వేసేందుకు సిద్దపడటంతో ఓటర్ నాడి అభ్యర్థులకు అందని ద్రాక్షలాగ ఉండిపోయింది.ప్రదాన పార్టీల అభ్యర్థులు ఎవరు గెలిచినా నీతి,నిజాయితీగా అంకితభావంతో పనిచేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు అవకాశాలు కల్పిస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.ఇకనైనా ప్రదాన పార్టీల అభ్యర్థులు మండల స్థాయి నాయకులను ఎంత దూరంగా ఉంచితే అంత మంచిదని చెబుతున్నారు.




## బక్కారావుపై దాడి పట్ల మండల బంద్



**మహాముత్తారం, నవంబర్22, ప్రభాతవార్త**

బక్కారావుపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయటం పట్ల నిరసన తెలుపుతూ బుధవారం మహాముత్తారం మండల బంద్‌కు పిలుపు ఇచ్చారు. కాంగ్రేస్ పిలుపు మేరకు మండల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రధాన అనుచరులు మంగళవారం మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బక్కారావుపై 30 మంది బిఆర్ఎస్ నాయకులు బౌతిక దాడి చేసి గాయపరచారని ఆరోపించారు. మంథని నియోజక వర్గంలో కాంగ్రేస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి బౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఒకసారి బిఆర్ఎస్ అభ్యర్థిని ఎంఎల్ఏగా గెలిపిస్తే మంథని ప్రాంతం రౌడిరాజ్యంగా మారిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని నియోజక వర్గంలో కాంగ్రేస్ జండా ఎగరటం ఖాయమని వారు పేర్కొన్నారు.

## రైతులు దళారులను నమ్మి పోసపోవద్దు



**మహాముత్తారం, నవంబర్22, ప్రభాతవార్త**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏటూరునాగారం జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని నిమ్మగూడెం గ్రామంలో గిరిజన సహకార సంస్థ ఆద్వర్యంలో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు నేరుగా పండించిన వరి ధాన్యంను కల్లాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. మొదటి రకం 2203, రెండవ రకం 2183 ధర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ హరిలాల్, సేల్స్‌మెన్‌లు గావిడి పద్మ, సీతూనాయక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక



**భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త**

భూపాలపల్లి రూరల్ మండలం గొల్లబుద్దారం బీజేపీ గ్రామ కమిటీ అద్యక్షుడు గాదం దేవేందర్ ఆద్వర్యంలో 30 మంది బిఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో బుధవారం చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి గండ్ర జ్యోతి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అద్యక్షులు పిన్‌రెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో గులాబీ గుబాలింపు

-బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు
-బిజెవైఎంకు చెందిన 300 మంది చేరికలు
-జోరుగా పార్టీ ప్రచారం
-జోష్‌లో పార్టీ నాయకులు



**పరకాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో గులాబీ పార్టీ గుబాలిస్తోంది.బిఆర్ఎస్ పార్టీలో చేరికల పర్వం ఊపందుకంటోంది.టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి రోజు రోజుకు వందల సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు.దీంతో బిఆర్ఎస్ నాయకుల లో జోష్ పెరిగింది.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే నూతన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గోదాసి రాజకుమార్(చిన్న) ఆధ్వర్యంలో ధర్మారం, కీర్తినగర్, జాన్ పాక, పోతరాజుపల్లి గ్రామాలకు చెందిన ఆయన అనుచరులు 300 మందితో బిజెపి పార్టీకి రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ప్రజలకు మేలు జరగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాల న్నారు. పాత ,కొత్త నాయకులు అందరు కలిసి కట్టుగా పని చేసి బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని,మ్యానిఫెస్టోను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు.పరకాలలో పోటీలో ఉన్న కాంగ్రెస్,బిజెపి పార్టీల అభ్యర్థులు పరకాల ప్రజలకు ఏమి చేశారో చెప్పి ఓట్లు అడగలగాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, వరంగల్ మార్కెట్ చైర్మన్ గోలి రాజయ్య, మాజీ జిల్లా కో ఆప్షన్ కొమ్ముల కిషోర్, మాజీ ఎంపిటిసి పిట్టల రాజు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నాసం మల్లేశం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొల్లం రాజయ్య, గంగుల నాగరాజు, బొల్లం శ్రీధర్, ఓ.రాజు, మొట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపిలు ఎండమావులాంటివి

-కాంగ్రెస్‌కు ఓటేస్తే కాలిపోయే మోటార్లు
-బిజెపికి ఓటేస్తే బాయిలకాడ మీటర్లు
-బిఆర్ఎస్‌కు ఓటేస్తే 24 గంటల ఉచిత కరెంటు
-అభివృద్ధి బిఆర్ఎస్ వల్లే సాధ్యం
-పరకాల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి





**పరకాల, నవంబర్ 22, ప్రబాతవార్త**

ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి,గెలిపించాల్సిన భాద్యత ప్రజలపై ఉన్నదని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవారం పరకాల మున్సిపల్ 3, 4, 7, 18, 19, 20 వార్డుల్లో ఆయన సతీమణి చల్లా జ్యోతి,ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే చల్లా ధక్మారెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.డప్పు చప్పుళ్లు,టపాకాయలు కాలుస్తూ,బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు వ్యవసాయం కోసం కేవలం 7 గంటల పాటు కరెంటు ఇచ్చి,రాత్రి పూట దొంగ కరెంటు ఇచ్చి,రైతులను నానా కష్టాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనంతా మోటార్లు కాలిపోవడం,వచ్చిన కరెంటు కొద్దిసేపు కూడా ఉండకపోవడం,కనీసం వచ్చిన కరెంటైనా తక్కువ ఒల్టేజీ కారనంగా మోటార్లు కాలిపోయే పరిస్థితి ఉండేదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటును అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.పరకాల నియోజకవర్గంలో ఓట్ల పండుగప్పుడు వచ్చే కాంగ్రెస్,బిజెపి నేతలు ఎన్నికలు కాగానే ముల్లె సర్దుకొని వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు.రైతుల సంక్షేమాన్ని పట్టకుండా ప్రజలను ఇబ్బంది పెట్టే కాంగ్రెస్,బిజెపిలను ప్రజలు దూరం కొట్టాలన్నారు.పొరబాటున కూడా కాంగ్రెస్,బిజెపిలకు ఓట్లు వేస్తే రైతులను కష్టాలు పెట్టే విధానాలను మనమే ఒప్పుకున్నట్లవుతుందన్నారు.ఎప్పుడూ అందుబాటులో ఉండే సీఎం కేసీఆర్‌తో పాటు పరకాల ప్రజలు ఏ పని కోసం అడిగినా స్పందించే తనకు ఉన్న అభిమానం మిగిలిన నాయకులకు ఎందుకు ఉంటుందన్నారు.ఎన్నికలు అయిపోగానే ముల్లె మూట సర్దుకునే కాంగ్రెస్ బిజెపి నేతలు ఎందుకు స్పందిస్తారని అన్నారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ సర్కారు ప్రజలకు మరింత అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలనన్న కుట్రతో ప్రజలను మభ్యపెడుతూ మాయ మాటలు చెప్పే బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలను నమ్మవద్దన్నారు.నతెలంగాణలో రైతు బంధు, ఉచిత కరెంటు, రైతు భీమా పథకాలను కేసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోంద [illegible] ఆదుకోవడం,నవ్యవసాయాన్ని పరిరక్షించడం కోసం అనేక రకాల విధానాల్లో సంక్షేమ చర్యలను అమలు చేసి చూపిస్తున్నామన్నారు.నదురదృష్టవశాత్తు ఎవరైనా రైతు అనారోగ్యంతో మరణిచినా,ప్రమాదవశాత్తు మరణించినా కేవలం 5 రోజుల్లోపే ఆ రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమా సోమ్మును అందస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉచిత కరెంటు గానీ,రైతు భీమా గానీ, పంటకు పెట్టుబడి సాయం కింద అందించే ఎకరాకు రూ.10వేల ఆర్థిక సాయం గానీ ఎక్కడైనా ఇస్తున్నారా అని ప్రశ్నించాలన్నారు.

**పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం..**

ముసలమ్మకు అండగా నిలిచి పెద్ద కొడుకైన కేసీఆర్ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం గర్వించదగ్గ పథకాలని కొనియాడారు.దేశంలో ఏ సర్వే చేపించిన కేసీఆర్ సంక్షేమ పథకాలు,తెలంగాణ రాష్ట్ర పల్లెలు,పట్టణాలు మొదటి స్థానంలో ఉంటున్నాయని అన్నారు.పరకాలలో ఒక్కసారి పోటీ చేసిన వారు మళ్ళీ నియోజకవర్గంలో కనిపించడం లేదని,ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంలో ఊరు పేర్లు తెలవని ప్యారాషుట్ నాయకులు మళ్లీ వచ్చారని,వారు పరకాల ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లడగాలని అన్నారు.అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఆగం కావద్దని,ఆలోచించాలని అభివృద్ధి కొనసాగలంటే మళ్లీ కేసీఆర్ రావాలని కోరారు.ప్రజలు బాగుంటే చూసి ఓర్వలేని కంగ్రెస్ పార్టీ గృహలక్ష్మి బిల్లులు,రైతు బంధు డబ్బులు,సంక్షేమ పథకాలు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసింది.ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రజలు బాగుండాలనే ఆలోచన కాంగ్రెషోళ్లకు ఉంటే ఎన్నికల కమిషన్‌కి లేఖ ఎందుకిచ్చారని ఓట్లకొచ్చిన ఆ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు.నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా కట్టిన ఇళ్లకు డబ్బులు చెల్లిస్తామని అన్నారు.బిజెపి వాళ్లేమో మనల్ని నాకలు తినమని అంటున్నారని,మనం పండించిన పంట,మనం సంపాదించిన సంపద మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకే దక్కాలని,బిజెపి గుజరాతిలకు కాదని,ఢిల్లీ వాళ్లకు కాదని అన్నారు.60 ఏండ్లు అధికారం ఇస్తే ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.దమ్ముంటే కాంగ్రెస్,బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఇక్కడికి రావాలని అన్నారు.అధికార దాహంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు ఆ పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు.ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతు ఉందని మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమమి అన్నారు.మొదటి ఈవీఎం బాక్స్‌లో మూడోవ నెంబర్ మీద కారు గుర్తు నా యొక్క ఫోటో ఉంటుందని అది చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల కేసీఆర్ భీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలెండర్, ఆసరా పెన్షన్లు 5016కు పెంపు, మహిళలకు ప్రతి నెత 3వేలు బృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ భూములను ఆంక్షలు ఎత్తివేత, అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, రైతు బంధు ఎకరాకు 16వేలు, ప్రతి కుటుంబానికి ఎన వర్ణ పేదలకు గురుకులాల ఏర్పాటు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పాలకుర్తి గోపి, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం, గొర్రె స్రవంతి రాజు, బండి రమాదేవి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కుంకుమేశ్వరాలయంలో అన్నదానం



**పరకాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలో ప్రసిద్ద శ్రీ కుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురష్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.తెల్లవారు జామున ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా బుధనవారం కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ వాస్తవ్యులు కూకట్ల నాగవైష్ణవి-కార్తీక్ దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అల్పాహార కార్యక్రమదాత పులిమాటి సరిత రమేష్ దంపతులు స్వామి వారి దర్శన అనంతరం భక్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు

-ఎక్సైజ్ సూపర్డెంట్ వేముల శ్రీనివాస్



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం నిల్వంచిన అమ్మకాలు జరిపిన చటన ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ములుగు, భూపాలపల్లి సూపర్డెంట్ వేముల శ్రీనివాస్ హెచ్చరించారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటి నుండి నమోదైన కేసుల వివరాలు, స్వాధీనం చేసుకున్న మద్యం వివరాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినప్పుడు నుండి నేటి వరకు 120 కేసులో 52 మందిని అరెస్ట్ చేసి, సుమారు 1773 లీటర్ల మద్యం, 1842 లీటర్లబీరు, 1900 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని సుమారు 70 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో మంగపేట మండలంలోని మల్లూరు, నరసింహసాగర్, గ్రామాల్లో అకస్మాత్తుగా దాడులు నిర్వహించి ఆరు లీటర్ల మద్యం, ఐదు లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ లింగా చారి, సిఐలు పకీర, రాజ సమ్మయ్య, ఎస్ఐ వెంకన్న, చందు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న దొంతి

ఖానాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రశాంతంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాధారణ లేక మాధవరెడ్డి తట్టుకోలేకపోతున్నారన్నారు. కరోనా సమయంలో ప్రజలను పట్టించుకోని మాధవరెడ్డి ఏమొహం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. దౌర్జన్యం గుండాయిజంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న నర్సంపేటను హత్యారాజకీయాలకు నిలయంగా మార్చాలని దొంతి మాధవరెడ్డి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ప్రశ్నించే బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయించడం దుర్మార్గమని, బిఆర్ఎస్ కార్యకర్తలు ఎదురు తిరిగితే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు. సంస్కారం లేని దొంతి మాధవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి పెద్దిపై వ్యక్తిగత దూషణలకు దిగడం దుర్మార్గమన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో హత్యా రాజకీయాలు, గుండాయిజాలకు తెరలేపాలని చూస్తూ ఎదురు తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, వేజెళ్ల కిషన్‌రావు, వద్దె వెంకటేష్, శ్రీనివాస్, బాలునాయక్, లక్ష్మణ్, రాదారపు అశోక్, బాలు, బాబూరావు, బూస అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



**వార్డు మెంబర్‌పై దాడి..**

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాధవరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిపై విమర్శలు చేశారు. చివరి ఆయకట్టుకు నీరందక పోవడంలో బాధ్యత పెద్ది సుదర్శన్‌రెడ్డిదే అని మాధవరెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు మెంబర్ రాముతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాల్వలను వెడల్పు తగ్గించింది నువ్వే అని పాఖాలకు గోదావరి జలాలు తెప్పించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డిదంటూ నిలదీశారు. దీంతో ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వార్డు మెంబర్‌పై దూసుకోల్లి దాడికి యత్నించారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఎస్ఐ మాధవ్ సంఘటన స్థలానికి వెళ్లి ఇరు వర్గాలను శాంతింప చేశారు. అయినా శాంతించని కాంగ్రెస్ నాయకులు రాముపై దాడికి యత్నించడంతో స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఇరు వర్గాలను చదరగొట్టారు.

# బిఆర్ఎస్‌తోనే నర్సంపేట అన్ని రంగాల్లో అభివృద్ధి

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, నర్సంపేటకు అభివృద్ధి రుచి చూపించిన అసాధారణమైన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని వార్డుల్లో విరివిగా ప్రచారం 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నిర్వహించారు. జరుతున్న అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ప్రజలను మభ్యపెడుతూ లేనివి ఉన్నట్టుగా మాట్లాడుతున్న ప్రత్యర్థులు మరియు ప్రత్యర్థి పార్టీలు అనేకమైన ఆరోపణలు చేస్తున్న తరుణంలో వాటిని ఎండగడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధిని ముక్తకంఠంతో ప్రజలకు నాగిశెట్టి పద్మ ప్రసాద్ వివరించారు. రాష్ట్రంలో మరలా గెలిచేది కేసీఆర్ అని మరల ప్రభుత్వం ఏర్పాటు చేసేది మనమే అని కచ్చితంగా హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చరిత్రలో కేసీఆర్ నిలుస్తారని, నర్సంపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో నర్సంపేటలో గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయం అని వారిని మంత్రిగా మనము చూస్తామని విశ్వాసాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం స్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, పస్తం హనుమంతు, రాము, నాదం సాంబయ్య, అవుల శ్రీకాంత్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, మానాగని సాంబయ్య, కటకం లక్ష్మీనారాయణ, శ్రీరామోజు రాము, కొలువుల శ్యామ్, కడారి బాలరాజు, హరీష్, రవీందర్, నగేష్, మహేష్, అశోక్, కిరణ్, శ్రీను, క్రిష్ణ, అకాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

దుగ్గొండి, నవంబర్ 22, ప్రభాతవార్త

పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామం నుండి పలువురు పెద్ది సమక్షంలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మోర్తాల రాజు, పాషం పోశాలు, మైపాల్‌రెడ్డి, మేర్గు రాంబాబు, జంగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

**గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి...**

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలని మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని తొగర్రాయి, దేశాయిపల్లి, మండల కేంద్రంలో బుధవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన పరచాలన్నారు. పార్టీ కోసం పనిచేసినా కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొక్కసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, తుమ్మలపల్లి మహేందర్, యాదగిరి సుధాకర్, శ్రీనివాస్, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెకారి రవికుమార్, కామిశెట్టి ప్రశాంత్, కక్కెర్ల ప్రమోద్, అనిల్ పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణంలో అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్‌గుప్తా నిర్వాహణలో 23వ మండల పూజలు 7వ రోజు కొనసాగాయి. దాతలు వంగేటి అశోక్‌కుమార్ నాగమణి, నిఖిల్ నికిత కుటుంబ సభ్యులతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, ఇరుకుల్ల వీరలింగం, వజినపల్లి వెంకటేశ్వర్లు, భూపతి లక్ష్మీనారాయణ, చింతల నిరంజన్, బండి వెంకన్న, ఆకుల ప్రభాకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, చెంచారావ్, భరత్, కళ్యాణరాముడు, గాన బృందం, డాక్టర్ సీతాల్ మిడిదొడ్డి బాబురావు, సాహూ, త్రివారి, అలయగుమస్తా, దేశి రాము, శ్రీధర్, గోపి లక్ష్మి, బృందం ఆలయ సిబ్బందితో పాటు దాతలు బంధుమిత్రులు, భక్తులు వందలు పైగా పాల్గొన్నారు.






## తపాలా శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా భారత్,ప్రత్యేక పరిశుభ్రతా అవేర్నెస్ ప్రోగ్రాం 3.0

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



తపాలా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేట పట్టణంలో స్వచ్ఛతా భారత్ కార్యక్రమం 3.0ను నిర్వహించి, ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట పోస్టల్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ పిల్లలకు స్వచ్ఛతా భారత్ జన్ చేతన-జన్ ఆందోళన్ అంశం పైన వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో అత్యధికంగా స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొని తమ తమ ఆలోచనలను అద్భుతంగా వ్యాస రూపకంలో రూపొందించారు. ఈ స్వచ్ఛాతా భారత్ వ్యాస రచన పోటీలో మాస్టర్ యం.అన్వేష్, తొమ్మిదవ తరగతి విద్యార్థి ప్రథమ బహుమతి మరియు కుమారి కే.చందన తొమ్మిదవ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ యస్.రమేష్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తూ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, మెయిల్ ఓవర్సీర్ బి అశోక్, విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇంచార్జ్ నజీయ ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు బి.రవీందర్, యల్.రవీందర్, రియాజుద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 15వ వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన బిఆర్ఎస్ పట్టణ మహిళలు

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



15వ వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన బిఆర్ఎస్ పట్టణ మహిళా ఇంచార్జీ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం చేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గురించి వివరిస్తూ ఓటును అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, వడ్లకొండ స్వరూప, గాదే శైలజ, సుత్రపు సరిత, ఇస్రం స్వాతి, బొచ్చు సరళ, సుందరగిరి శ్వేత, తదితర మహిళలు మరియు 15వ వార్డు అధ్యక్షులు రుద్రరపు పైడయ్య, షేక్ ఇర్ఫాన్, సుక్క అనిల్, బైరి నాగరాజు, బైరగోని విజయ, ఆకారపు చందర్, పొన్నాల కృష్ణ, రాకేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఆర్వో కార్యాలయంను సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతావర్త



నర్సంపేట నియోజకవర్గ ఆర్వో కార్యాలయంను ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ రెండవ సారి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా ఎన్నికల వ్యయ పరిశీలన అధికారి మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పొలిటికల్ పార్టీల వ్యయ వివరాలను నమోదు వివరాలు మరియు షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్ వివరాలు తేడా ఉన్నాయి అయితే అట్టి ఖర్చుల వ్యత్యాసాన్ని నోటిసులు జారీ చేసి వివరాలను 48 గంటల్లోపు తెప్పించు కావాలని సహాయ వ్యయ పరిశీలకులు శ్రీనివాస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ రావు, నర్సంపేట ఏ ఆర్వో విశ్వప్రసాద్, సహాయ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్, వారి టీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ సంక్షేమ పథకాలే జ్యోతక్కను గెలిపిస్తాయి

**నాగజ్యోతి గెలుపుకు మహిళలు కృషిచేయాలి**

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :** సిఎం కేసిఆర్ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తాయని ములుగు బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగులోని లీలా గార్డెన్‌లో బుధవారం మహిళలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు మహిళలు కృషి చేయాలని అన్నారు. ములుగు మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసిఆర్ ప్రవేశపెట్టి కళ్యాణ లక్ష్మీ పథకం ములుగు జిల్లాలోని భాగ్యతండాలో శ్రీకారం చుట్టుకుందని పేర్కొన్నారు. రైతులు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయిన కేసిఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరంటు, రైతు బందులో ఎకరాకు రూ. 10 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రైతు బీమా పథకంలో రూ. 5 లక్షలు, రుణమాఫీ, ధాన్యం కోనుగోళ్ల ఆదుకుంటునన్నారని తెలి పారు. వృద్ధు లకు రూ. 2016లు, విక లాంగులకు రూ. 3016 లు అందించి వారికి కేసిఆర్ వారికి పెద్ద కొడుకయ్యాడని వివరించారు. ములుగును మున్సిపాలిటీ చేసి, ఏరియా ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారని, మెడికల్ కాలేజీ మంజూరు చేశారని అన్నారు. మిషన్ కాకతీయలో చెరువులు, కుంటలు మరమ్మతు చేశాడని, మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్లా ద్వారా రక్షిత నీటిటి అందిస్తున్నారని ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ వచ్చే ఎన్నికల్లో గెలుపొందుతాడని, ముఖ్యమంత్రి అయిన వెంటనే సౌభాగ్యలక్ష్మీ పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ. 3 వేలు, ఆసరా పెన్షన్ కింద రూ. 5016, దివ్యాంగులకు రూ. 6016 లు పెంచనున్నారని, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్, రైతు బందు సహాయం కింద ఎకరాకు రూ. 16 వేలు అందజేస్తారని తెలిపారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి కేసిఆర్ తమ పార్టీ అభ్యర్థి 2018 లో ఓటమి పాలైనప్పటికీ ములుగు జిల్లాను ఇచ్చారని, మల్లంపల్లి మండలాని ్న, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఇంత చేసిన కేసిఆర్ కారు గుర్తుకే ఓటు వేసి బడే నాగజ్యోతి గెలుపుకు మహిళలతో పాటు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు సూర్యనేని మురళీధర్ రావు, బేతెల్లి

# మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**-నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించి మండల అభివృద్ధికి తోడ్పడండి**

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** మండలంలోని బుట్టాయిగూడెం, కొత్తూరు సర్వాయి, ముప్పనపల్లి, గ్రామాల్లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. యువ నేత ఉద్యమ పేద కుటుంబం నుండి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం సాధించుకొని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ములుగు నియోజకవర్గం, కన్నాయిగూడెం మండలం అభివృద్ధికి ప్రజలు ఓటు వేసి సహకరించాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి మండల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు నరెడ్ల అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కావేరి చిన్ని కృష్ణ, పూజారి కిషోర్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కొడిపాక లక్ష్మీనారాయణ, సిట్టెం శ్రీను, వాస్ బిక్షపతి, జనగం రవీందర్, సుధాకర్, రాజ్ కుమార్,సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులే తగిన బుద్ధి చెబుతారు

**స్వంతత్ర అభ్యర్థి మడకం మిత్ర**

**వెంకటాపురం(నూగూరు), నవంబర్22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మెర్రవానిగూడెంకి చెందిన మడకం మిత్ర విద్యార్థుల రాజకీయ పార్టీ మద్దతుతో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేస్తున్నారు ఇందులో భాగంగా గ్రామాల్లో ప్రచారాన్ని మొదలు పెట్టారు మండల కేంద్రంలో ప్రచారానికి వచ్చిన అమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని నిరుద్యోగుల పక్షన నిలేచెందుకే విద్యార్థుల రాజకీయ పార్టీ ఏర్పడింది అని వారి సమస్యలతో పాటు సమాజంలో మార్పు తెచ్చెందుకు రాష్టంలో మొత్తంలో 60స్దానాల్లో తమ పార్టీ అభ్యర్దులు బరిలో నిలిచారు అని భద్రాచలం నుండి తాను పోటీలో ఉన్నాను అని ప్రజలు విచక్షణతో అలోచించి తమ ఓటుని వినియోగించుకోని సరైన అభ్యర్దులను ఎన్నుకోవడం ద్వారా మార్పు సాధ్యం అవుతుంది అని తాము అధికారంలోకి రాగానే నిరుదోయగులకి నోటిఫికేషన్ విడుదల చేసి ఆరునెలల్లోనే భర్తి చేసాకతం అని భ్రుత్వ ఉద్యోగులకి వారంలో ఐదురోజులు పనిదినాలు, రైతులకి నెలకి మూడువేల ప్రోత్సాహకం, న్యాయవాదులకి పదిహేనువేల ప్రోత్సాహకం అలాగే గ్రామాల్లో తనకే ఎందుకు ఓటు వేయాలి అనే దానికి వారికి బండ్



పేపర్‌మీద వారికి హామిని కూడా రాసి అందజేయడం జరుగుతుంది అని ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించకునే ముందు అలోచించి ఓటువేసి ప్రజల పక్షనా నిలబడి మార్పుకోసం పనిచేసే విద్యార్థి రాజకీయ పార్టీని ఆదరించి తమకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరుగుతుంది అన్నారు. ఇప్పటి నుండి ప్రతి పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అని రాజకీయ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు అని మంచి చేసేవారిని ఎన్నుకోవాలని ఈసందర్భంగా కోరారు.

# ములుగు వార్త

## ముదిరాజుల సమస్యల పరిష్కరిస్తా

**కాంగ్రెస్ పార్టీ ములుగు అభ్యర్థి సీతక్క**



**ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :** ముదిరాజులు కాంగ్రెస్ పార్టీ ములుగు అభ్యర్థి సీతక్కకు మద్ధతివ్వాలని ఇంచర్లలో ఏర్పాటు చేసిన ముదిరాజు ఆత్మీయ సమ్మేళనంలో పలువురు పేర్కొన్నారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీతక్క హాజరై మాట్లాడుతూ ముదిరాజుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజులకు కమ్యూనిటీ హాలులు ఏర్పాటు చేస్తామని, పెద్దమ్మ తల్లి ఆలయాలకు నిధులు మంజూరు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిటమట రఘు, పులుగుజ్జు వెంకన్న, సాదు శంకర్, అలువాల ఐలయ్య, ఏల శ్రీకాంత్, దండెబోయిన రఘు, గంగుల సాంబయ్య, రెడ్డి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మావోల ఘాతుకం

**-పోలీసులే లక్ష్యంగా బాంబు పేల్చిన దుండగులు**

**-ఆ పేలుడులో గిరిజన బాటసారికి తీవ్రగాయాలు**

**-పోలీసుల వాహనంలో రోడ్డుకు తరలించిన వైనం**

**-అప్రమత్తమైన పోలీసు బాసులు**





**మేడారం, ప్రభాతవార్త :** తెలంగాణలో పొరుగున గల ఛత్తీస్‌ఘడ్‌లో పోలీసులే లక్ష్యంగా ఎల్ఐడీ బాంబును పేల్చిన ఘాతుకానికి మావోయిస్టులు పాల్పడ్డారు. విశ్వాసనీయ వర్గాల సమాచారం ప్రకారం ముందస్తుగా ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఇటు పోలీసులు, అటు మావోయిస్టులు గాలింపు చర్యలను తీవ్రతరం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు పొరుగున గల ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మహారాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. అంతేకాకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరాలను నిఘా నీడ ఏర్పాటు చేశారు. మరో పక్క మావోయిస్టులు, నక్సల్స్ తన కదలికలను చేస్తూ ఎన్నికలను భగ్నం చేయాలనే లక్ష్యంతో భారీ బందోబస్తుకు వచ్చిన పోలీసులే లక్ష్యంగా ఎల్ఈడీ బాంబులను అమర్చినట్లు తెలిసింది. ఏమరపాటు లేకుండా ఖాళీ బాటన నడుస్తున్న బాటచారులు మావోయిస్టులు పేల్చిన బాంబుకు బలైన క్రమంలో తృటిలో పెనుప్రమాదం తప్పింది. మావోయిస్టులు పేల్చిన బాంబుకు కొద్ది దూరంలో ఆదివాసీ గిరిజన బాటసారి వెళ్తుండగా రాళ్ళు తగిలి కుడి కాలుకు తీవ్ర గాయమైనట్లు తెలిసింది. ఈ సమాచారం తెలుసుకున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు, వారి వాహనంలో సుక్మా జిల్లా నుండి అడవి బాట గుండా రోడ్డుకు చేర్చారు. అక్కడి నుండి భారీగా రక్తస్రావం జరుగుతుండగా స్పృహ కోల్పోయిన గిరిజన వ్యక్తిని మంచాన్నే కావడిగా చేసుకుని మోసుకుని రోడ్డుకు తీసుకువచ్చారు. అక్కడి నుండి క్షతగాత్రుడిని భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. పోలీసు అధికారులు అప్రమత్తమై వైద్యులను అప్రమత్తం చేసి తీవ్రంగా గాయపడిన వృద్ధుడికి వెంటనే చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించే యోచనలో ఉన్నట్లు తెలిసింది.

# ప్రజాసేవ చేసే నాయకుడు చల్లా ధర్మారెడ్డి

**-ప్రజలే మా కుటుంబంగా ముందుకెళ్తున్నాం**
**-అభివృద్ధి చేశాం..మరోసారి ఆశీర్వదించండి**
**-కాంగ్రెస్,బిజెపిల కుట్రలను తిప్పికొట్టాలి**
**-ఎమ్మెల్యే సతీమణి జ్యోతి**

పరకాల, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడిని,పదేళ్లుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడవసారి గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి ఓటర్లను అభ్యర్థించారు.బుధవారం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో గడప గడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఈ సంద ర్భంగా జ్యోతి మాట్లాడుతూ ప్రజా సమ స్యలను కిందిస్థాయి నుంచి చూసిన వ్యక్తి అని



ఆయన ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని సమస్యలకు పరిష్కారం చూపుతారని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత ఇచ్చి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగే వ్యక్తి అని అన్నారు.తెలంగాణ రాకముందు పరకాల నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా ఉన్నాయో గమనించా లన్నారు. పదేళ్లలో పరకాల రూపరేఖలు మార్చి గొప్పగా అభివృద్ధి చేశామన్నారు.బిఆర్ఎస్ పాలనలో పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి నియోజక వర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గ్రామాలలో తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వంపై



విష ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్,బిజెపి నాయ కులను నిలదీయాలన్నారు.వారు పరిపా లిస్తున్న రాష్ట్రాలలో ఏ ఏ సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారు ప్రశ్నించాలన్నారు.బిజెపి కాంగ్రెస్ నాయ కుల మాటలు మోసపోయి గోస పడోద్దన్నారు. అంతుకు ముందు గ్రామంలోని శివాలయంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ శిక్షణ బాధ్యతగా భావించాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త



మొదటి పేజి తరువాయి :

రెండో విడత పోలిగ్ శిక్షణ బాధ్యతగా తీసుకోవాలని, సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండోవిడత పోలింగ్ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పివోలు, ఏపివోలకు ఉండే బాధ్యతలను వివరించారు. ఆందోళన చెందవద్దని అవగాహన ప్రధానమన్నారు. పోలింగ్‌లో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌లు అందజేస్తామన్నారు. పోలింగ్‌కు ముందురోజు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. పోలింగ్ సామాగ్రి స్వీకరించేటప్పుడు చెక్‌లిస్ట్‌లో చూసుకొని ప్రతి ఒక్కటి స్వీకరించాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో రిటర్నింగ్ అధికారి అలివేలు, సహాయ రిటర్నింగ్ అధికారి నాగ భవాని, సైదులు, నరేష్, భగవాన్‌రెడ్డి, శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ విజయం ఖయం

**-మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం**

పరకాల, నవంబర్ 22, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయమని మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం అన్నారు.బుధవారం పట్టణంలోని 12వ వార్డు పరిధిలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ముచ్చటగా మూడో సారి చల్లా ధర్మారెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరు అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు పగటి వేషాలు వేసుకుని కొత్తబిచ్చగాళ్ల మాదిరిగా వస్తున్నారని,అరవై ఏళ్లలో ఇవ్వని హామీలు బిజెపి ఇప్పుడు ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్లోకి వస్తు న్నారని పేర్కొన్నారు.బిజెపి పార్టీ తెలంగా ణలో భూస్థాపితం అయిందని, బిజెపి నాయకులకే భరోసా లేదని ఇక ప్రజల్లోకి ఏ ముఖం పెట్టు కొని వస్తారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ మూడవసారి కూడా భారీ మెజారిటీతో గెలిచి అధికారంలోకి రాబో తుందని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అందు తుంద న్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ అందా యని, పార్టీలక తీతంగా అన్ని వర్గాల సంక్షేమా నికి కృషి చేస్తున్న ప్రభు త్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచా యన్నారు. అదేవిధంగా కలవృత్తులకు ప్రోత్సా హన్ని అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పాటు పడుతున్నా రన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో నెంబర్ వన్‌గా నిలిచిన ఘనత సీఎం



కేసీఆర్‌దే అన్నారు.కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపో వద్దన్నారు. కేవలం ఓట్ల సమయంలోనే ప్రతిపక్షాల నాయకులు కనిపిస్తారని,ఓట్లు అయి పోయాక ఐదేండ్ల వరకు కనిపించకుండా పోతా రన్నారు. ప్రజల మధ్య ఉండి మీ కోసం పనిచేసే చల్లా ధర్మారెడ్డిని ప్రజలు ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బండి రాజు, శ్రీనివాస్, వార్డు అధ్య క్షులు అవినాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకున్న ఆత్మీయుడు పెద్దికే మా ఓటు

నల్లబెల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త




కరోనా కష్టకాలంలో మమ్ములను ఆత్మీయుడిగా ఆదుకొని కాపాడి రక్షించిన నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి కారు గుర్తుకే మా దళిత కాలనీ ఓటు వేస్తామని మండలంలోని లెంకాలపల్లి గ్రామ దళితులు హామీ ఇచ్చారు. బుధవారం మండలంలో పెద్ది ప్రచారంలో భాగంగా లెంకాలపల్లి గ్రామ దళితకాలనీలో ఫ్లెక్సీ కట్టి భరోసా అందించారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

**-బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి విజ్ఞప్తి**

నల్లబెల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన నన్ను మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని బిఆర్ఎస్ పార్టీ నర్సం పేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మండలంలోని దస్తగిరిపల్లి, ముచ్చిం పుల, రంగాపురం, ధర్మరావుపల్లి, రేలకుంట, నంది గామ, లెంకాలపల్లితో పాటు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ విస్తృతంగా పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించి ప్రసంగించారు. ఈ మేరకు పెద్దికి మహిళలు పెద్దు ఎత్తున





బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో ఈ సారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు అహర్నిషలు కృషి చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు, దొంగ హామీలు నమ్మితే మోస పోతారని, సబ్బండ వర్గాల ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వాన్ని దింపుతం అంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఒక్కటై సమాధి చేయడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు సూచించారు.



ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుపేదల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పార్టీలక తీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. రెండవ సారి మీకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలన్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజార్టీతో అందించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కష్టకాలంలో సైతం నావంతుగా బాధితులకు సేవ చేసిన సేవను గుర్తించి ప్రజలు నన్ను ఎప్పటికప్పుడు ఆశీర్వదిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ప్రభుత్వ కళాశాలలో కరోనా బాధితుల కోసం ఐసోలేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వారికి చికిత్సతో పాటు అనేక రకాల సేవలు చేశానని ఆయన గుర్తు చేశారు. తాను మాట తప్పే వ్యక్తిని కాదని రాజకీయాలకతీతంగా ఎవరికైనా తన వంతుగా సేవ చేసే భాగ్యం కలిగించే విధంగా ఇదివరకు నన్ను ఆశీర్వదించాలని అదే తరహాలో మరోమారు ఆశీర్వదిస్తే నర్సంపేట నియోజకవర్గం గుర్తింపు తెచ్చుకునే విధంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఆదపలో ఉన్న వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సైతం కోట్ల రూపాయల నిధులను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా బాధితులకు అందించింది ఆయన గుర్తు చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, ఎంపిపి ఊడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్, పార్టీ మండల కన్వీనర్ ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జిలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దళారుల నిర్మూలన కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

సంగెం, (ప్రభాతవార్త)

మధ్య దళారుల నిర్మూలన కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు గావించిందని వరంగల్ జిల్లా డిపిఎం సరిత అన్నారు. సంగెం మండల పరిధిలోని పల్లారి గూడ గ్రామంలో సంగమేశ్వర మహిళ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ డిపిఎం సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రైతులు మధ్య దారుల చేతుల్లో మోసపోకుండా వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సర్ఫ్) ద్వారా సంగమేశ్వర మహిళ రైతుల ఉత్పత్తిదారుల ఆధ్వర్యంలో చేపట్టిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని ధాన్యంలో తేమ 17శాతం, తాలు, మట్టి లేకుండా నాణ్యత ప్రమాణాలతో



కూడిన ధాన్యాన్ని తీసుకోరావాలని ఏ గ్రేడ్ ధాన్యానికి 2203రూ॥, సాధారణ బి గ్రేడ్ ధాన్యానికి 2183రూ॥లగా ధర ఉంటుందని దీనికి ముందుగా రైతులు పట్టాపాసు బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలు కొనుగోలు సెంటర్‌కు తీసుకువచ్చి ఏఈఓకు అందజేయాలని తెలిపారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని మయిశ్చరైజేషన్ ఏఈఓ ద్వారా టోకెన్ తీసుకున్న రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారని రైతులు తమ ధాన్యం తడవకుండా స్వతహాగానే టార్పిన్లు తెచ్చుకోవాలని తెలిపారు. రైతులు టోకెన్ ద్వారా అవసరము ఉన్నా వరకు మాత్రమే సంచులు తీసుకోపోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాంలో కాంట సమయంలో ఎలాంటి తరుగు తీయడం జరగదు అని అలాంటివి జరిగినట్లయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిసి జిల్లా కోర్డినేటర్ చంద్రశేఖర్, ఏపిఎం కిషన్, ఎఫ్‌పిసి అధ్యక్షురాలు లక్ష్మీ, డిఆర్‌డిఏ సిసి బొజ్జ సురేష్, ఎఫ్‌పిసి మేనేజర్ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి అజయ్, వివివోలు జన్ను యాకయ్య, వాణి, సరిత, ఎఫ్‌పిసి సభ్యులు జ్యోతి, వి.గీతా, సృజనా, కవిత, గ్రామ రైతులు, మహిళ రైతులు పాల్గొన్నారు.

# నంబర్ లేని ట్రాక్టర్లతో ఇసుక దందా

**నిత్యం వందల కొద్ది ఇసుక రావణా**

**చోద్యం చూస్తున్న అధికారులు**

ఎల్కతుర్తి నవంబర్ 22 (ప్రభాతవార్త):

మండలానికి ఉదయం సుమార్ 4 గంటల నుంచి రాత్రి వరకు జమ్మికుంట మండలము నుండి పర్కల్ క్రాస్ నుండి ఎల్కతుర్తి మండల కేంద్రానికి వచ్చి వివిధ గ్రామాలకు గోపాల్ పూర్ చింతల పల్లి దామేర మొదలగు గ్రామాలకు నంబర్ లేని ట్రాక్టర్ లతో నిత్యం ఇసుక లోడుతో వచ్చి 5 వెయ్యుల నుండి 6వేయ్యలవరకు వసూళ్లు చేస్తున్నారని ఇసుక మాఫియా అరికట్టాలని ప్రభుత్వం పోలీస్ యంత్రాంగ తెలిపిన ప్రటికి రాజకీయ నాయకుల కను గ్రైన్ల్లో నడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ వందల కొద్ది నిత్యం లోడుతో మండల ములోకి వస్తున్న క్రమములో ఇటు పెంచికల్ పేట్ అనంత సాగర్ చెక్ పోస్టులు ఉన్నప్పటికీ పోలీస్ యంత్రాంగం ఎందుకు నిర్లక్షం చేస్తున్నారని ప్రజలు ఇతర నాయకులు ఆరోపిస్తున్నారు వెయ్యుల కొద్దిడబ్బులు వసూల చేస్తు ఉదయం పూట అంత వేగంగా నెంబర్ లేని ట్రాక్టర్ లు రావడంవలన రైతులకు ప్రజలకు ఎమైన



జరుగరానిది జరుగుతే నష్ట పడేది ఎవ్వరూ అని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే పోలీస్ యంత్రాంగం ఇసుక మాఫియా పై దృష్టి సారించాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ములుగు జిల్లా మరింత అభివృద్ధి

**సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం**

**కేసిఆర్ బీమా రూ.5 లక్షలతో ప్రజల ధీమా**

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం**

**ములుగులో టెక్స్‌టైల్ పార్కుకు కృషి చేస్తాం**

**కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మవద్దు**

**బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

ములుగు, నవంబర్ 22, (ప్రభాతవార్త) :

ములుగు జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి బుధవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభిమానులు, ప్రజలు వారికి డప్పు చప్పుళ్లు, కోలాటం, పూల దండలతో స్వాగతం పలికారు. గ్రామంలో బిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారి వెంట, గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కుటుంబ నేపథ్యం కలిగిన నిరుపేద కుటుంబానికి చెందిన బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. నిరుపేదల కోసం ఆమె తల్లిదండ్రులు అడవిబాట పట్టి తమ ప్రాణాల ర్పించారని అన్నారు. ములుగు ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని, టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలను ఆర్థికాభివృద్ధి చేస్తామని తెలిపారు. వాలీబాల్ స్టేడియం ఏర్పాటు, రామప్ప నుండి వెంకటాపూర్, ఎల్లారెడ్డి పల్లె మీదుగా మారేడు గొండ చెరువు వద్దకు కాలువ



ద్వారా నీటిని మళ్లించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ గెలిపించుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సతీమణి రమాదేవి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, నాయ కులు చంటి భద్రయ్య, మండల, జిల్లా నాయ కులు మల్లు రమేష్, మండల శ్రీధర్ రెడ్డి, మేడ బోయిన అశోక్, పుల్లి బాయి పాల్గొ న్నారు.

# హోమ్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించిన ఆర్డీవో

(ప్రభాతవార్త-సుబేదారి):

తెలంగాణ రాష్ట్ర సాధరణ ఎన్నికల్లో భాగంగా బుధవారం హనుమకొండలో హోమ్ ఓటింగ్ విధానాన్ని రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎల్.రమేష్ పరిశీలించారు. హనుమకొండలోని రూట్ నం.1లో లయోలా స్కూల్ దగ్గరలో వినాయకనగర్‌లో ఉన్న 80 ఏళ్ల పైబడిన వృద్దులు, అంగవైకల్యం కలిగిన వారు హోమ్, ఓటింగ్ ఉపయోగిస్తున్న సందర్భంలో వారిని అధికారులతో తనిఖీ చేశారు. ఇంట్లో నుండి బయటికి రాని వారు, పూర్తిగా అంగవైక్యం కలిగిన వారు, 80 ఏళ్ల దాటిన వృద్దులు, అంగవైకల్యం, కల్గిన వారు ఇంకా ఎవరైనా ఉన్నారా అని అక్కడ ఉన్న పోలింగ్ ఏజెంట్లను బిఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. హోమ్ ఓటింగ్ అనే పద్దతి ద్వారా ఇంటి వద్దనే ప్రజలు తమకు నచ్చిన నాయకుడ్ని ఎన్నుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, జసెఫ్, రూట్ అధికారి దీపక్, బిఎల్‌వో పోలింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ఆర్‌వో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

జనగామ టౌన్, నవంబరు 22 (ప్రభాతవార్త) :




షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తిచేయాలని సంబంధిత సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ పట్టణంలోని జనగామ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, 80ప్లస్ ఓటర్ల వివరాలు తదితర అంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే షెడ్యూల్ ప్రకారం పనులుపూర్తి ఏయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన కానిస్టేబుల్

వరంగల్ క్రైం నవంబర్ 22 (ప్రభాతవార్త):



హసన్ పర్తి మండల కేంద్రంలోని చెరువులో ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఓ వివాహిత మహిళను హసన్ పర్తి బ్లూకోర్ట్ కానిస్టేబుల్ బుదవారం రక్షించాడు. వివరాల్లోకి వెళితే హనుమ కొండ నయీమ్ నగర్ ప్రాంతంకు చెందిన ఓ వివాహిత మహిళ ఆర్థిక ఇబ్బందుల కారణంగా భర్తతో గొడవపడి మండల కేంద్రంలోని చెరువు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సమయంలో ఇన్స్పెక్టర్ గోపికి సమాచారం రావడంతో, ఇన్స్పెక్టర్ అందించిన సమాచారం మేరకు అక్కడే విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్టు కానిస్టేబుల్ రత్నాకర్ తక్షణమే స్పందించి చెరువులో దూకేందుకు సిద్దపడుతున్న సదరు మహిళను కానిస్టేబుల్ రక్షించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. అనంతరం కానిస్టేబుల్ సదరు మహిళకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తకు అప్పగించాడు. మహిళను రక్షించిన పోలీస్ కానిస్టేబుల్ రత్నాకర్ తో పాటు తక్షణమే స్పందించిన హసన్పర్తి ఇన్స్పెక్టర్ గోపి, స్టేషన్ ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ఎబివిపి నగర ఉపాధ్యక్షునిగా బోయిని శ్రీనివాస్

వరంగల్ నవంబర్ 22 (ప్రభాతవార్త):

ఎబివిపి వరంగల్ మహానగర ఉపాధ్యక్షులుగా బోయిని శ్రీనివాస్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన నగర అభ్యాస వర్గంలో వరంగల్ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్ ఎబివిపి నూతన కమిటీని ఎన్నుకుని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మహా కార్యదర్శులను మించిన విద్యార్థి పరిషత్ పెద్దలకి అదే విధంగా కార్యకర్తలకు హనుమకొండ జిల్లా కన్వీనర్ అయితే నిఖిల్ కు ధన్యవాదాలు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి**



దేవరుప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త : గడప గడపకు కాంగ్రెస్.. పల్లె పల్లెకు ఝాన్సీ యశ్విస్వినిరెడ్డి ప్రచారంలో భాగంగా బుధవారం పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్‌పహాడ్, సీతారాంపురం, కడవెండి గ్రామాలలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సభలో మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 15సంవత్సరాలుగా దయాకర్‌రావు పాలకుర్తి ప్రజలను దోచుకున్నారు తప్పితే ప్రజలకు అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. 1200మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏ ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించలేని నీచులు బీఆర్ఎస్ నాయకులు అని అన్నారు. పదిహేను సంవత్సరాలుగా దయాకర్‌రావు భూకబ్జాలకు, అవినీతికి పాల్పడ్డాడు తప్పితే పాలకుర్తి నియోజకవర్గానికి చేసింది శూన్యం అని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని.. తొమ్మిదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులందరికి ఏకకాలంలో రైతు రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీ కార్డులను వెంటనే అమలు చేస్తాం అన్నారు. ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరుగనున్నాయి కాబట్టి ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒకసైనికుడివలే పనిచేసి రాబోయే వారం రోజులు తనకోసం కష్టపడితే వచ్చే ఐదేళ్ల మీకోసం కష్టపడుతానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# యువత నూతన మానవ నిర్మాణంలో భాగం కావాలి



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త : యువత నూతన మానవ నిర్మాణంలో భాగం కావాలి అని వీక్షణం సంపాదకులు ఎన్.వేణు గోపాల్ అన్నారు. కేయూ విశ్వవిద్యాలయ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఏడవ సెమిస్టర్ విద్యార్థి సబావాత్ హథీ రామ్ రచించిన "నల్లింకు పెన్ను" పుస్తక ఆవిష్కరణ సమావేశం విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగ సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించిన పుస్తక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కవిత్వం అక్షరాల భాష కాదు పద చిత్రాల భాష అని, ప్రతీ ఒక్కరు కవిత్వం రాయగలరు అని, సమాజ గమనంతో కవిత్వం ముడిపడి ఉండాలి అని, జీవిత అనుభవం కవిత్వానికి అవసరమైన దినుసు అని, కవితా రచనకు వయస్సు అడ్డంకి కాదు అని, యువతను ఆ దిశగా అడుగులు వేయడంలో అధ్యాపకులు దారి చూపాలి అని, డిజిటల్ యుగంలో రచనలు చేయడం అభినందనీయం అన్నారు పుస్తక ఆవిష్కర్త, వైస్‌ఛాన్సాలర్ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ ధైర్యం, సాహసం, నిర్భయత్వం, యువత బలాలు కావాలని అన్నారు. రచనల ద్వారా సమాజ రుగ్మతలను ఎత్తి చూపాలని, మంచి పరిణితితో టెక్నాలజీ వినియోగం జరగాలని, కంప్యూటర్ బంధం కాదు, మానవ బంధం అవసరం, యువత అసమానతలను ఎత్తి చూపాలి, సమాజాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. నల్లింకు పెన్నులో రచయిత సమాజాన్ని ప్రతిబింబించే విధంగా తన కవితా హృదయాన్ని ఆవిష్కరించారు. సమాజాన్ని విస్మరించే పరిశోధన అర్థరహితం అన్నారు. సైన్స్ సమాజానికి సన్నిహిత సంబంధం ఉందన్నారు. కార్యక్రమంలో కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, శోభ రమేష్, భూక్య ప్రవీణ్, కెమిస్ట్రీ విభాగ అధిపతి ఆచార్య టి.సవిత జ్యోత్స్న, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి పాల్గొనగా అమృత్‌రాజు అధ్యక్షత వహించారు. బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏలసుందర్



దేవరుప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఏడెల్లి సునీత, చిలువేరు శ్రావణ్‌కుమార్ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించగా బుధవారం బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకుడు ఏలసుందర్ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు వేర్వేరుగా బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయంను ముఖ్యనాయకులతో కలిసి అందచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బజ్జూరి అశోక్, ఏఎంసీ వైస్‌చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్, బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు దేవరాజు, వంగాల యాకయ్య, వంగాల చిరంజీవి, ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బడే నాగజ్యోతిని గెలిపించడం కోసం రామన్నగూడెం కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా ముందుకు తీసుకువెళ్తూ ప్రతి గడపగడపకి కేసీఆర్ సంక్షేమ పథకాలు అన్ని వివరిస్తూ నాగజ్యోతిని అధిక మెజారిటీతో గెలిపించాలని, కంకణబద్ధులై ప్రచార కార్యక్రమాన్ని మొదలు పెట్టి ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఇట్టం నాగరాజు, సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఉపసర్పంచ్ దోమల మహేష్, ఎంపీటీసీ సుమలత, శ్రీనివాస్, పిపిసిఎస్ డైరెక్టర్ ఎగ్గడి కోటయ్య, యూత్ అధ్యక్షులు అల్లి రంజిత్, సీనియర్ కార్యకర్తలు, యువకులు, వంద ఓట్ల ఇంచార్జిలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ వార్త



## కడియంకే గౌడసంఘాల సంపూర్ణ మద్దతు



చిల్పూర్, నవంబరు 22 ప్రభాతవార్త : చిల్పూర్ మండలకేంద్రంలోని వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో గౌడసంఘం నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కడియంకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంలో కులవృత్తులను ప్రోత్సహిస్తు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని, నియోజకవర్గంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌కు నిధులు, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం, వ్యక్తిగత సమస్యల పరిష్కారం, విద్యార్థుల చదువులకోసం కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం ఇలా అనేక రకాలుగా నియోజకవర్గ గౌడ కులస్తులకు అండగా నిలిచిన ప్రజానాయకుడు కడియం శ్రీహరి అన్నారు. సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు గద్దం రాజు, జనగామ యాదగిరి, గణగోని రమేష్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి జగన్నాథం, చిర్ర నాగరాజు, కంకటి రాజయ్య, తాళ్లపల్లి సంపత్, తాళ్లపల్లి సమ్మయ్య, గట్టురమేష్, రంగురమేష్, మాచర్ల ప్రవీణ్, జిల్లా, మండల కమిటీ, మండలంలోని అన్నిగ్రామాల గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## కేయూ నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ ఫీజులు వసూలు చేయకూడదు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త : విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం నిర్దేశించిన పరీక్షా ఫీజుకంటే ఎక్కువ మొత్తం విద్యార్థుల నుంచి వసూలు చేయకూడదని కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. రెండురోజుల క్రితం ఇచ్చిన డిగ్రీ పరీక్షా ఫీజు నోటిఫికేషన్‌లో ప్రకటించిన దానికంటే ఎక్కువ మొత్తంలో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, కళాశాల యాజమాన్యం యూనివర్సిటీ పీజు నోటిఫికేషన్‌ను విధిగా నోటీసు బోర్డులో ఉంచాలని ఆయన అన్నారు. ఎలాంటి అదనపు ఫీజులు పరీక్షా ఫీజులకు కలిపి కళాశాల ప్రిన్సిపాల్ సంతకంతో నోటీసు బోర్డులు పెడుతున్నట్లు యూనివర్శిటీ అధికారుల దృష్టికి వచ్చిందని ఆయన వెల్లడించారు.

## ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ జోరు



హసన్‌పర్తి, ప్రభాతవార్త వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ కార్యకర్తలు జోరుగా నిర్వహించారు. 66వ డివిజన్‌లోని స్థానిక కాంగ్రెస్ నాయకులు సంధ్యాల శెట్టిస్వామి, జన్ను రవీందర్, పుల్లా రవీందర్, బల్ను కురి శ్రీనివాస్, పోతురాజు ప్రభాకర్, అరెల్లి వెంకటస్వామి, మధు, గొర్రె కిరణ్, కనపర్తి కిరణ్, రామరాజుసతీష్ ఉన్నారు. డివిజన్‌లోని వివిధ కాలనీలో చెయ్యి గుర్తుకు వేటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వారికి వివరించారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం 31వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. బుధవారం దాతలుగా కోదాడ వాస్తవ్యులు వల్లాపురపు కాంతారావు, సాతులూరి మణి కుమార్, మిత్ర బృందంలు వ్యవహరించారు. సుమారుగా 200 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, వల్లాపురపు కాంతారావు, యరసాని రవి, దేగ హనుమంతు, అంతయ్య, చాకిరేల నరసింహారావు, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బొంత శ్రీనివాసరెడ్డికి ఘననివాళి

మునగాల ప్రభాతవార్త:



కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం నరసింహుల గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ బొంత విజయలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, నందిపాటి శ్రీరాములు, మార వెంకటరెడ్డి, మెంతబోయిన వీరస్వామి, ఉయ్యాల కొండయ్య, సోమపంగ శర్భందా, మారం ఉదయమ్మ, రాచకొండ మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలిన జనం

మునగాల, ప్రభాతవార్త :

కోదాడ నియోజకవర్గంలో నిర్వహించే కేటీఆర్ రోడ్‌షోకు మునగాల మండలం కేంద్రం నుండి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం భారీగా జనం తరలి వెళ్ళారు. ద్విచక్రవాహనాలపై ఆటోలు, ట్రాక్టర్లు, తదితర వాహనాల ద్వారా భారీ జనసమీకరణకు జై మల్లన్న అంటూ రోడ్ షోకు బాటపట్టారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టీ.రమేష్, కే.సత్యనారాయణ, ఉడుం కృష్ణ జెండా ఈ ర్యాలీని ముందుకు పంపారు. కోదాడ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్.పీ రామయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, కుమార్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీయులో వివిధ శాఖాధిపతుల నియామకం

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఎంజియు ఇంజనీరింగ్ మరియు సైన్స్ కళాశాల వివిధ శాఖలకు నూతన అధిపతులను నియమిస్తూ ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. సైన్స్ కళాశాల బాటనీ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డా॥కే.ప్రేమ్ సాగర్, ఇంజనీరింగ్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ మరియు హ్యుమానిటీస్‌కు ఎం.రామచంద్రుడు, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌కు టీ.మౌనిక, మెకానికల్ ఇంజనీరింగ్‌కు కె.అశ్విని, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఏ.రాజేశ్వరిలను నియమిస్తూ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఆయా శాఖలకు రెండేళ్ళ పాటు అధిపతులుగా సేవలందించనున్నారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.



## సిపిఎం పోరాటంతోనే ఉచిత కరెంటు

చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త




అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిరంతరం ప్రజల కోసం పనిచేసిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక పక్షాలు రాజకీయాలను భ్రష్టు పట్టించాయని ధన ప్రభావంతో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం బాధాకరమన్నారు. ఉచిత కరెంటు ఇవ్వడం సిపిఎం పోరాట ఫలితమేనని సీతారాములు అన్నారు. బషీర్‌బాగ్ ఉదంతం అనంతరం ప్రభుత్వాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని ధ్యాస వచ్చిందని పెన్షన్లు, ఇండ్ల స్థలాలు అనేక పోరాటాల ఫలితంగానే అవి పేదలకు దక్కాయని పేర్కొన్నారు. సీఎం తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదని నకిరేకల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీలో ఉన్నప్పటికీ లేదనడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ కమిటీ కార్యదర్శి అరూరి శ్రీనివాసులు, శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని ఆశీర్వదించండి ... అభివృద్ధి చేస్తాడు

- చల్లమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితరెడ్డి

మునుగోడు నవంబర్ 22 ప్రభాతవార్త



మునుగోడు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డిని ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాడని చలమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్లనే మునుగోడు వెనుకబాటుకు గురైందన్నారు. మునుగోడు గడ్డపై పుట్టి మునుగోడు అభివృద్ధే లక్ష్యంగా నా భర్త కృష్ణారెడ్డి మునుగోడు ప్రజలకు సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అందుకే మునుగోడు అభివృద్ధి కొరకు కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్, సురిగి నరసింహగౌడ్, బొడిగె అశోక్, మాదగోని నరేందర్‌గౌడ్, ఏర్పుల క్రాంతికుమార్, పోలె వెంకటేశ్వర్లు, నేరటి మల్లేష్, రాజూరాం, జీడిమడ్ల రమేష్, జిట్టబోని కృష్ణ, బక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిలో ఒకరికి గాయాలు

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. గ్రామానికి చెందిన గుంజ మురళి, ఆయన భార్యకు స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మురళి పల్లపు శ్రీనుపై ఆగ్రహించినట్లు ఎస్ఐ తెలిపారు. వీరబాబు మరి కొంత మంది మురళి, గుంజ ఎల్లయ్య, అచ్చమ్మలపై దాడి చేయగా యల్లయ్య తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ తెలిపారు. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అచ్చమ్మ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మైనార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త



కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ మైనార్టీ నాయకులు మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందన్నారు. షాదీముబారక్, మైనార్టీ విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ. 12 వేల కోట్లను కేటాయించిందన్నారు. ఎన్నికల్లో కోదాడలో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలీల్, రఫీ, గౌస్, బుడే, దస్తగిరి, ఖాసిం, బడేటి చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్, సుధాకర్, భోనగిరి ఉపేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. చాకిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపల్లి భిక్షమల్లు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం కామ్రేడ్ బొంత శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతిని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ మునగాల పరగణాలో సీపీఎం పటిష్టతకు ఎంతగానో కృషి చేశారని, ప్రజా సమస్యలపై శ్రీనివాసరెడ్డి రాజీలేని పోరాటాలు సాగించారన్నారు. అమరుల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు యల్లయ్య, బ్రహ్మయ్య, వినోద్, ప్రవీణ్, సైదులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తున కదిలిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

అనంతగిరి ప్రభాతవార్త:

బుధవారం కోదాడలో జరిగిన కోదాడ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం నిమ్మిత్తం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల ప్రచార సభలో అంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామం నుండి 650 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీతో ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, అనంతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కుంటు నాగార్జున, వార్డు సభ్యులు మన్నెం లింగయ్య, బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, ఉపసర్పంచ్ బుర్రా ప్రవంతి, పెద్ద గొల్ల వెంకన్న, గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొర్రాయశ్వంత్, దేవులపల్లి నాగరాజు, బుర్రా సతీష్, కాకాని వెంకటేశ్వర్లు, గూడపూరి పున్నయ్య, కంటు చిన నాగేశ్వరరావు, నందిగాను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు


## ఆర్టీసి ఉద్యోగులకు బహుమతుల ప్రధానం



**భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఆర్టీసీ డిపో ప్రారంభించి 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యం ఉత్తమ ఉద్యోగులకు బహుమతులను ప్రధానం చేసింది. బుధవారం డిపోలో జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మినారాయణ, ట్రాఫిక్ ఇంచార్జ్ జిఆర్‌రెడ్డి, గ్యారేజ్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు అక్టోబర్ నెలలో డిపోకు ఆదాయం తీసుకువచ్చిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. బహుమతులు అందుకున్న వారిలో జేసి రాజు, కేఎం కృష్ణ, సిహెచ్ తిరుపతి, డి రాజయ్య, ఎల్ ఆర్ నాయక్, యు ఆర్ క్రిష్ణ, ఎస్ రమేష్, దేవేందర్, భాగ్యలక్ష్మి, రిషి, వెంకటేశ్వర్లు, రాజేందర్, కుమార్, అలీలకు ప్రశంసా పత్రంతో పాటు బహుమతులను ప్రధానం చేశారు.

## కంపనీ స్థాయి విజేతగా నిలిచిన ఆకుల శ్రీనివాస్



**భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త**

సింగరేణి స్థాయి టేబుల్ టెన్నిస్ విజేతగా భూపాలపల్లి ఏరియాకు చెందిన ఆకుల శ్రీనివాస్ నిలిచారు. ఆర్జీ2లో జరిగిన సింగరేణి కంపనీ స్థాయి టెబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించగా సింగిల్స్ విభాగంలో ఆకుల శ్రీనివాస్ ప్రథమ స్థానంలో నిలిచాడు. సింగరేణి కంపనీ స్థాయి విజేతగా నిలిచిన ఆకుల శ్రీనివాస్ కోలిండియాలో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు. కాగా టెబుల్ టెన్నిస్‌లో ఇప్పటి వరకు కోలిండియా స్థాయి పోటీలలో 8 సార్లు పాల్గొనటం జరిగింది. కోలిండియా పోటీలకు భూపాలపల్లి ఏరియాకు చెందిన ఆకుల శ్రీనివాస్ ఎంపిక పట్ల యాజమాన్యం హర్షం ప్రకటించింది.

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

**కరకగూడెం,ప్రభాతవార్త:**

పురాతన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం చేయవచ్చుని ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యధికారి డాక్టర్ కుమార స్వామి పేర్కొన్నారు.కరకగూడెం మండలం కుర్నపల్లి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం,అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి చిట్కాలు పాటిస్తే రోగాలు దరిచేరవని,నిద్ర లేమితో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు,ప్రతి దానికి ఇంగ్లిష్ మందులు వాడటం ద్వారా లివర్,కిడ్నీలాంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని సూచించారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఆయుర్వేదంలో అనేక రుగ్మతులు రూపుమాపిన చరిత్ర ఆయుర్వేదానికి ఉందని ఆయన అన్నారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీసత్యనారాయణ వ్రత పూజ



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీపంచముఖ వేద గాయత్రీ మాత ఆలయం నందు కార్తీక మాస దశమి సందర్భంగా బుధవారం శ్రీరమాసహిత వీరవెంకటసత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త అకినేపల్లి వసంతాచార్యులు, అర్చకులు అకినేపల్లి ప్రదీప్ శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ పరిశీలించిన డాక్టర్ నిషాంత్‌రావు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీలోని రాజుపేట, బాపనకుంట గ్రామాలతోపాటు పలు సబ్ సెంటర్లలో నిర్వహించిన వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం డాక్టర్ నిషాంత్‌రావు పరిశీలించారు. సరైన సమయంలో టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రాధ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇంటి వద్దనే ఓటుహక్కు

### ఎంపిడిఓ చంద్రశేఖర్

**పినపాక, నవంబర్ 21, ప్రభాతవార్త**



ఎన్నికల కమిషన్ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నూతనంగా అర్హులైన దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దనే ఓటువేసే సౌకర్యాన్ని కల్పించిందని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు మండల పరిధిలో గల రెండు సెక్టార్లలో 12 మంది అర్హులైన ఓటర్లకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ బుధవారం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, సెక్టార్ ఆఫీసర్లు ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎఇ ఆర్డబ్ల్యుఎస్ విజయ్ కృష్ణ, రెవెనూనయ ఇన్స్‌పెక్టర్లు వీరభద్రం, బాలకృష్ణ, పోలింగ్ బూత్ అధికారుల ఆధ్వర్యంలో రహస్య ఓటింగ్ ప్రక్రియను పూర్తి వీడియో గ్రఫీ రికార్డింగ్‌తో పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

### పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**

ఎన్నికల నిర్వహణ ఏర్పాటులో భాగంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమక్షంలో నిర్వహించినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ తహసీల్దార్ కార్యాలయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు, ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ నిశితంగా పరిశీలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో జిల్లా ఎస్పీ సతీమణి పూజలు



**కొత్తగూడెం, నవంబర్ 22 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో బుధవరాం ఎస్పీ డాక్టర్ వినీత్ సతీమణి ప్రీతి వినత్ పూజలు చేశారు. కారీనతక మాసం సందర్భంగా శివాలయం అభిషేకంలో పాల్గొని దీపారాధన చేసి దీపాలు వెలిగించారు. పూజల అనంతరం వారికి అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో సులోచన, అర్చకులు పాల్గొన్నారు.

## రేపు సామూహిక క్షీరాబ్ది ద్వాదశి వ్రతం

**పాల్వంచ, నవంబర్ 22 – ప్రభాతవార్త:**

పవిత్ర కారీనతకమాసాన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో దిపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్వంచలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సామూహిక తులసి ఆరాధన, సామూహిక క్షీరాబ్ది ద్వాదశి వ్రతం జరుగుతుందని, ఈ నెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు పాల్వంచ భజన మందిరం వద్ద ఈ పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఒక తులసి మొక్క, ఉసిరి మొక్క, పూజా సామాగ్రి అంతా కమిటీ వారే ఉచితంగా అందజేస్తారని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీమన్నారాయణుని అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## నేటి నుంచి జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 22 – ప్రభాతవార్త:**

ఈ నెల 24, 25 తేదీల్లో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 9 పాలిటెక్నిక్ కాలేజీలు పాల్గొంటాయని అన్నారు. అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలు ఉంటాయని చెప్పారు.

## ఎన్నికలు సజావుగా జరిపించాలి

### ప్రతి ఒక్కరు పొరపాట్లు లేకుండా చూడాలి

### పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**

ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిపించాలని పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల సిబ్బంది శిక్షణ శిబిరం సందర్శించి ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి ఈవీఎంలపై అవగాహనతోపాటు విధుల పట్ల పలు సూచనలు చేశారు.

ఎట్టి పరిస్థితిలో పొరపాట్లు జరగవద్దన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికలు సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన వారితో అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాం గ్రెస్‌లోకి భారీ చేరికలు



**మహబూబాబాద్, నవంబర్22, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌కు చెందిన 11వ వార్డు మాజీ కౌన్సిలర్ భూక్య లక్ష్మితో పాటు ఆమె అనుచరులు సుమారు 500మంది, కాంగ్రెస్ పార్టీలో చేరగా బుధవారం క్యాంపు కార్యాలయంలో డిసిసి జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళినాయక్‌లు పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు వస్తున్నారని అసెంబ్లి ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని ఇప్పుడు కొత్త హామిలతో ప్రజల్లోకి వెళితే బిఆర్ఎస్ నాయకుల మాటలు ఎవరూ నమ్మట్లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటిలను వెంటనే అమలు చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సమయం తక్కువగా ఉన్నందున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆరుగ్యారెంటిలను ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ నిరుటి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి బాలునాయక్, 13వ వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, ఎస్టిసెల్ పట్టణ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, లకావత్ పద్మ, కవిత, దేవిమోహన్, తారా, ఇరాని, బి.రాధ, దాసు, రవి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను అమలు చేస్తాం



**మహబూబాబాద్, నవంబర్22, ప్రభాతవార్త**

త్వరలో జరుగనున్న అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటిలు పక్కాగా అమలు చేస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ సతీమణి ఉమామురళినాయక్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటిలను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏ గడపకు వెళ్లిన ప్రజలే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి నిరాజనాలు పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్ హాయంలోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లులేని పేదవారికి ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షలు అందజేస్తామన్నారు. ప్రతి మహిళ ఖాతాలో ప్రతి నెల రూ.2500నగదు అందుతుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఆర్టీసీల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, వృద్దులకు, దివ్యాంగులకు నెలనెలా రూ.4వేల పెన్షన్, ఆడ పిల్ల వివాహానికి లక్ష నగదుతో పాటు ఒక తులం బంగారం పసుపుకుంకుమ కింద అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వెంకట్‌నాయక్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, ఎడ్ల రమేష్, ప్రసాద్, స్వర్ణలత, మాలోతు నరేష్, శంకర్, చిరంజీవి, బాలాజీ, సింగం వెంకన్న, యాకయ్య ఆయా కాలనీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైలుబండి నుండి జారిపడి వృద్దురాలు మృతి

**గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:**

గుర్తు తెలియని రైలుబండిలో ప్రయాణిస్తు ప్రమాదవశాత్తు జారిపడి మతిస్థిమితం లేని ఓమహిళ మృతిచెందిన సంఘటన గార్ల డోర్నకల్ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం జరిగింది. డోర్నకల్ రైల్వే జిఆర్పి ఎస్సై కె.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం దిగువ లైన్‌లో గుర్తు తెలియని రైలుబండిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన మాసపు మాణిక్యం(70)ప్రయాణిస్తు ప్రమాదవశాత్తు గార్ల డోర్నకల్ స్టేషన్‌ల మధ్య 456/34-36 కిలోమీటర్ పోల్ నంబర్ వద్ద రైలుబండి నుండి జారిపడి మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పెర్కొన్నారు. కరెంట్‌బిల్లు, ఆధార్‌కార్డు, ఆధారంగా మృతురాలి వివరాలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. సంబందించిన వారు రైల్వే అధికారుల సెల్‌నంబర్ 8712658600ను సంప్రదించాలని తెలిపారు.

# సెంచరీ దాటిన ట్యూబెక్టమీ ఆపరేషన్లు

**గార్ల, నవంబర్22 ప్రభాతవార్త:**

గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్లర్ రమేష్ ఆద్వర్యంలో ట్యూబెక్టమీ ఆపరేషన్లు 100దాటినట్లు వైద్యులు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది డాక్టర్ రమేష్‌ను శాలువాలతో సన్మానించి అభినందింనచారు. ఈసందర్బంగా వైద్యులు మాట్లాడుతు సిహెచ్‌సి ఆసుపత్రిలో సూపరిండెంట్ సర్జరీ డాక్టర్ రమేష్ ఆద్వర్యంలో డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ శ్రీనివాస్,లతో కలిసి ఇప్పటివరకు 102 ట్యూబెక్టమీ ఆపరేషన్ల్ పూర్తి చేసినట్లు పెర్కొన్నారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది సీట్లు పంచిపెట్టి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో



వైద్యులు, సిబ్బంది డాక్టర్ రమేష్, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ శ్రీనివాస్,

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**- మున్సిపాలిటి పరిధిలో 10వ వార్డు పాతతండా నాయకులు**



**మహబూబాబాద్, నవంబర్22, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డు పాతతండా వాసులు గుగులోతు దేవిమోహన్‌నాయక్‌ల ఆధ్వర్యంలో సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళినాయక్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకు కాంగ్రెస్‌లో చేరే వారి సంఖ్య పెరుగుతుందని నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటిలను అమలు చేసి అన్నివర్గాల ప్రజలకు అందేలా కృషిచేస్తామన్నారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పట్టుదలతో కృషిచేయాలని కోఆరరు. పార్టీలో చేరిన వారిలో జి.భద్రు, దేవ్‌సింగ్, బోడ బాసు, బాబు, బోడ బుజ్జి, గమ్లి లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామురళినాయక్, వెంకట్‌రెడ్డి, లకావత్ పద్మ, భూక్య లక్ష్మి, మాలోతు నరేష్, బాలునాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ, కాంగ్రేస్ పార్టీని ప్రజలు నమ్మరు

**బీఆర్ఎస్‌లో బారీగా చేరికలు**



**మంగపేట నవంబర్22, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రంలో ప్రజలు బీజేపీ, కాంగ్రేస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని ములుగు బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. మంగపేట మండలంలోని భోరునర్సాపురంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ, కాంగ్రేస్ పార్టీలను ప్రజలు నమ్మ వద్దని, 60సంవత్సరాలు పాలించిన కాంగ్రేస్ పార్టీ వల్ల తెలంగాణాలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని మళ్ళీ వారికి అధికారం కోసం అనేక కళ్లబొల్లి మాటలు చెప్తున్నారని, బిజేపీ మతం పేరుతో రాజకీయం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని అందరి సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని బిజేపీ, కాంగ్రేస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణాలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మంగపేట అధ్యక్షులు నూనె లింగయ్య, పీఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, కాకులమర్రి ప్రదీప్‌రావు, చిట్టిమల్ల సమ్మయ్య, తాటి క్రిష్ణ, ఖుర్బాన్‌అలీ, డాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పక్కః మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22:*

కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యునతి కోసం అరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలో ప్రధాన వీధుల్లో గడప గడపకు, షాపు షాపుకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిపేస్టో చూసి బీఅర్ఎస్ నాయకుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయని, మేనిపేస్టోలో ప్రకటించిన ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందన్నారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లిడర్ చింతల చంద్రారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, అన్నెపాక శ్రీను, పిల్లి



అంజనేయులు, చెరుపల్లి ముత్యాలు, మజార్ మెయినుద్దీన్, పొదిల కృష్ణ, వెంపటి శ్రీను, చల్లా మట్టారెడ్డి, సైదులు, నరేందర్, పాంపాటి శ్రీను, నెర్మటి వెంకట్‌రెడ్డి, అన్వర్, నర్సిరెడ్డి, రాజు, ఏసురాజు, చిననారాయణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం

## ...కుటుంబ సభ్యుల ప్రచారం

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూసుకుంట్ల ప్రభాకార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు రమ్య, కూతురు స్రవంతి మంగల బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేసే ప్రభాకర్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రశేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ , కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పథకాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకలు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్ట వెంకట్‌రెడ్డి,పాలక వర్గ సభ్యులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు ,మహిళలు ,యువత ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ముష్టిపల్లి సర్పంచ్

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు నియోజకవర్గం ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ గుండాల అంజయ్య , ఎంపిటిసి రామావత్ బుజ్జి చందులాల్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కెటిఆర్ రోడ్‌షోను సైతం లెక్కచేయకుండా కీలక వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామం అన్నారు. మాజి వైస్ ఎంపిపి బొల్లంపల్లి విష్ణుమూర్తి, సాయిలు, నల్లగాసు వెంకటయ్య,జక్కుల మల్లయ్య, ముష్టిపల్లి సురేష్, కిరణ్ ,రాములు, నల్లగంటి శ్రీను, కృష్ణయ్య, నారోజు మల్లయ్య, పిల్లి వెంకటయ్య, దాసరి కృష్ణయ్య, రవి,రాములు, ఆర్ఎంపి వెంకటయ్య, ఎరుకల యాదయ్య, మారయ్య, రామావత్ పోలి, సక్రు, అతిరం, పాండు, మంగ్య, లచ్చిరాం సాగర్, చందులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి రాజగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి

## ...రాజగోపాల్‌రెడ్డి కోడలు తారుణ్య ఇంటింటి ప్రచారం

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌కు ఓటు వేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోడలు తారుణ్య చండూరు మున్సిపాలిటీలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు, సంకోజు బ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు


*మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*



మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర ్భంగా ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మానుపాటి నర్సింహ, గొట్టిముక్కల ముత్యాలు, కొప్పుల నారాయణరెడ్డి, గుండ్ల శంకర్, దామర మల్లేష్, పోలే మల్లయ్య, తిరుమని వెంకటేష్, మోలగోని శ్రీశైలం, చాపల రామస్వామి, ఏర్పుల నర్సింహ, ఏర్పుల వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేందర్, హరీష్, తిప్పర్తి శ్రీరాములు, పగిళ్ల భిక్షమయ్య, ఏర్పుల యాదయ్య, గిరి, సైదులు, నరసింహ, శ్రీశైలం, శ్రీకాంత్, మానుపాటి వెంకటయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరికలు

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయా పార్టీలను వీడి బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరినవారిలో వట్టికోటి శంకర్,పచ్చిపాల లోకయ్య, గోపు రాజు, వట్టికోటి యాదయ్య, గోపు సాయి, ఉడుత శంకర్, బుషిపాక నగేష్‌లు ఉన్నారు.

# అవ్వా మా నాన్నను గెలిపించు : పైళ్ల మాన్వితారెడ్డి

*బీబీనగర్, నవంబర్ 22 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జమీలాపేట, రాయరావుపేట, జైనపల్లి, మహదేవపూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ బుధవారం ఆయన కుమార్తె పైళ్ల మాన్వితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియొజకవర్గాన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన నాన్న పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాని ధైర్యం చెప్పే ఆదుకునే వ్యక్తి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పది సం.రాల నుంచి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు వేసిన గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యర్కల విజయలక్ష్మీ, పాండురంగన్ గౌడ్, సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, బొర్ర సంతోష రమేష్, దేవరకొండ వేణుగోపాల్ తదితరులున్నారు.

# కెటిఆర్ రోడ్‌షోకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*



బుధవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన మంత్రి కెటిఆర్ రోడ్‌షో కార్యక్రమానికి చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డు నుండి పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో చౌటుప్పల్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సంగెపు శ్రీనివాసులు, గండూరి నగేష్,దోటి చంద్రశేఖర్,భీమనపల్లి ముత్యం, భూతరాజు వెంకన్న, చెరుకు నాగరాజు, కారింగు మల్లేష్, బొమ్మకంటి శ్రీనివాస్,సంగేపు సతీష్,చిట్టిమల్ల రవి, దోటి నాగరాజు, కారింగు గణేష్, శివ,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిక

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోగల రెండవ వార్డుకు చెందిన పలువురు యువకులు బుధవారం మునుగోడు భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోడ ఆంజనేయులు గౌడ్, కోమటి వీరేశం, పందుల సత్యంగౌడ్, తడకమల శ్రీధర్, సయ్యద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో బుష్పాక నగేష్, మస్క శివ, అన్నపర్తి శ్రీకాంత్, దయాకర్, బుష్పాక ప్రణీత్, దుబ్బ ఉపేందర్, గణేష్, మహ్మద్ మేరాజ్, మేతరి ఆకాష్, కనగోని శ్రీకాంత్, అన్నపర్తి మల్లేశం, రాపోలు సత్తయ్య ,తదితరులు ఉన్నారు.

# అవినీతి ప్రభుత్వంపైనే కాంగ్రెస్ పోరాటం

**మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్**

గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ పని చేస్తున్నదని, ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టి అభివృద్ధి అంటే ఏమిటో చూడాలని మాజీ ఎంపి, మానుకోట పార్లమెంట్ సెగ్మెంట్ ఇంచార్జి మీనాక్షినటరాజన్ అన్నారు. మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ బుధవారం మండలంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. నాడు ఇందిరాగాంధీ హయాంలో గిరిజనులకు పెద్ద పీట వేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనన్నారు. ఇప్పటికీ కూడా గిరిజన యువతకుపాధాన్యతినిచ్చేది కాంగ్రెస్‌పార్టీయే అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో అభివృద్ధి జరుగుతుందని ఆశించిన రాష్ట్ర ప్రజలకు చివరికి నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారం చేపట్టిన బిఆర్ఎస్ అవినీతి అక్రమాలకు పాల్పడడమే కాకుండా కమీషన్ల కొరకు పని చేసిందని ఆరోపించారు. బ్రిటీష్‌వారితో పోరాడి స్వాతంత్ర్యం సాధించిన కాంగ్రెస్‌పార్టీ నేడు తెలంగాణలో అవినీతి ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దండుకున్న సొమ్మును ప్రజలు ముక్కుపిండి వసూలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్ల పాలనతో విసిగి పోయిన ప్రజలు ఈ ఐదేళ్ల కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలన్నారు. మానుకోట అభ్యర్థి మురళీనాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ పాల్గొన్నారు.

**రాష్ట్రంలో రాహుల్ ప్రభంజనం: వేం నరేందర్‌రెడ్డి**

ఒకప్పుడు ఎన్టీఆర్, వైఎస్ఆర్ ప్రభంజనం వచ్చినట్టుగానే ఇప్పుడు రాష్ట్రంలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిల ప్రభంజనం కొనసాగుతున్నదని టిపిసిసి ఉపాధ్యక్షుడు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గూడూరులో ఆయన మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో విసిగిపోయిన ప్రజలు కెసిఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపించడానికి సిద్ధమయ్యారని, రాష్ట్రంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దాదాపు ఖరారైందని, 80




సీట్లకు పైగా కాంగ్రెస్ బంపర్ మెజారిటీతో గెలవనుందని అన్నారు. రాష్ట్రమంతటా కాంగ్రెస్ హవా కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మానుకోట అభ్యర్థి మురళీనాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌చందర్‌రెడ్డి, జిల్లా ప్రచారకమిటి చైర్మన్ వేం వాసుదేవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డి, ఏపూరు రవిందర్‌రెడ్డి, చిట్టి వెంకటేశ్వర్లు, ప్రదీప్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, చంటి స్వామి, బుడిగె సతీష్, శివరాత్రి సంపత్, రసూల్, కన్నెబోయిన వెంకన్న, రాసమల్ల యాకయ్య, హెచ్చు శివకృష్ణ, శంకర్, శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో గ్రంథాలయాల కోసం వినతి

గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జెడి ఫౌండేషన్ సహకరించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు తుడుందెబ్బ మండలాధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్‌తో కలిసి ఫౌండేషన్ అధినేత జెడీ లక్ష్మీనారాయణకు బుధవారం వినతిపత్రం అందజేసారు. మండలంలోని మట్టెవాడ, మచ్చర్ల, దామరవంచ, మర్రిమిట్ట గ్రామాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు తుడుందెబ్బ నాయకులు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన లక్ష్మీనారాయణ త్వరలో ఆయా గ్రామాలకు ఫౌండేషన్ కన్వీనర్ కవితారెడ్డిని పంపించి




గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పాల్గొన్నారు.

# తుంగతుర్తి తెలంగాణ ప్రవేట్ టీచర్ల మద్దతు బిఆర్ఎస్‌కే : నియోజకవర్గ అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి

తుంగతుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని



మేరీ మదర్ పాఠశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టిపిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఆలీ ఆదేశానుసారం పూర్తి మద్దతు బిఆర్ఎస్‌కు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చిన సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 12నెలల వేతనాలతో పాటు ఈఎస్ఐ, ఈపిఎఫ్, హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ తదితర అంశాలపై సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి యుద్ధప్రకారం ప్రతి ఒక్కరికి ప్రతి నెల 25 కెజీల బియ్యం రూ.2వేల చొప్పున అందజేసి ఆదుకున్నారన్నారు. ఆ కృతజ్ఞతా భావంతోనే తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రైవేట్ టీచర్లు అందరూ కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్క ప్రైవేట్ ఉపాధ్యాయుడు ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి, మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావుచారి, మల్లేష్, యశ్వంత్, సురేష్, ఉపాధ్యాయులు నాగరాజు,సతీష్, నబి, వీరమల్లు, శంకరయ్య, సుకన్య, ఉమ, సంధ్య, అనిత, స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.




## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

ఐకెపి ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల సమాఖ్య ఎపిఎం రవీందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు మద్దతు ధరగా ఏ గ్రేడ్ రూ.2203లు, సాధారణ ధర రూ. 2183లుగా ఖరారు చేసినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమవుతుందన్నారు. ధాన్యం పండించిన రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి రమేష్, విఒ ప్రతినిధులు సునిత, రజిత, విఒఎలు సుజాత, సుధాకర్, ఎల్లమ్మ, భాగ్యలక్ష్మి, విమల తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి



తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ గెలుపు కోసం ఈ నెల 24న తిరుమలగిరి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని కర్ణాటక ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ నారాయణస్వామి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. రాష్ట్రంలో 75 నుండి 80 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. తుంగతుర్తి ప్రాంతంలో సాండ్, ల్యాండ్ మాఫియా నడుస్తుందని దానిని పారదోలడానికి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నర్సయ్య, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, పాలకుర్తి రాజయ్య, దుంపట కృష్ణారెడ్డి, వై.నరేష్, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పిఓలదే కీలకపాత్ర



**మొదటి పేజి తరువాయి :**

బుధవారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, కళా శాలలో, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధి కారులు చేపట్టాల్సిన ఎన్నికల విధులపై రెండో రోజు శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ ప్రారంభంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంబందిత పోలింగ్ అధికారులు ఫారం 22ను క్లుప్తంగా చదివి తప్పులు లేకుండా సరిచూసు కోవాలన్నారు. ట్రైనింగ్ అయ్యే అధికారులు ఎలాంటి సందేహాలు ఉన్నా వారికి మరోసారి అవగాహన కల్పించాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరిగినా, పార దర్శకంగా ఎన్నికలు నిర్వ హించక పోయినా పూర్తి బాధ్యత పిఓ, ఏపిఓలదే అన్నారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి నర్సింహారావు, సహాయ రిటర్నింగ్ అధికారులు సైదులు, నాగభవాని తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాం

**మొదటి పేజి తరువాయి :**

కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్‌వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో కలిసి నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిష నింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య మాట్లా డుతూ జిల్లాలో ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో బ్యాలెట్ యూనిట్ ర్యాండ మైజేషన్ పూర్తిచేశామని, ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని, పోలింగ్ సిబ్బందికి అవస రమైన శిక్షణ కార్యక్ర మాలు నిర్వ హించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించే ఒదుకు సన్నద్ధ మవుతు న్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబరు 25నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణకోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తు న్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించే ఒదుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తు న్నామని అన్నారు. సమావేశంలో ఉప ఎన్నికల అధికారిణి సుహాసిని, సీపీఓ ఇస్మాయిల్, ఎన్ఐసీ జేడీ రాంప్రసాద్, ఏవో రవీందర్, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

**రాష్ట్ర స్థాయికి ఎంపికైన ములుగు సన్ రైజర్స్, బిట్స్, సాధన హైస్కూల్‌లు**

**జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్**

ములుగు, నవంబర్ 22, ప్రభాతవార్త :

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. గోవిందరావుపేట చల్వాయి గ్రామం లోని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి నేషనల్ సైన్స్ కాంగ్రేస్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకునేలా ఉపాధ్యా



యులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభి వృద్ధికి సైన్స్ ఎంతగానో తోడ్పడు తుందని, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని సైన్స్ కార్యక్రమాలకు విద్యార్థులు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని కోరారు. ఎంఈఓ గొంది దివాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం, సంక్షేమం, పర్యావరణ వ్యవస్థ అర్థం చేసుకోవడం అనే అంశంపై నిర్వహించిన పోటీలలో బిట్స్ హైస్కూలు, సైన్ రైజర్స్, సాధన హైస్కూలు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని, వీరు డిసెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగే నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రేస్ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంటుందని జయదేవ్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ విక్రం రాజు, అకాడమీ కో ఆర్డినేటర్ రాజేశ్, ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, శ్రీనివాస్, రవి కుమార్, మహేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

ప్రభాతవార్త- సుబేదారి

తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో భాగంగా బుదవారం నయీమ్‌నగర్‌లోని చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన పివో, ఏపీవో, ఓపివోలకు అందిస్తున్న శిక్షణ తరగతును రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎల్.రమేష్ పరిశీ లించారు. బుధవారం ప్రభుత్వ ఉపాధ్యా యులకు, అధ్యాపకులు, గెజిటెడ్ అధికారులకు ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. అందులో భాగంగా ఎన్నికల విధులలో పాల్గొంటున్న పోలింగ్ అధికారులు, పోలింగ్‌ను పకడ్భందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా విధులను నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ త్వరగా నిర్వహించి, నిర్వహించిన తర్వాతే పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట తహసీల్దార్ బావుసింగ్, పురపాలక డీప్యూటి కమీషనర్ ఏఈఆర్‌వో రమేష్, ప్రిసైడింగ్ అధికారి కుమారస్వామి, ఓపివోలు రవీందర్, మోహన్, స్వామి, కొమురయ్య, తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# పాలకుర్తి అభివృద్ధే దయన్న ధ్యేయం

**-మరోసారి అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా**

**-పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పెద్దవంగర,నవంబర్22,ప్రభాతవార్త



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఓటువేసి నన్ను గెలిపించాలని తద్వారా నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని చిట్యాల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బొమ్మకల్లు గ్రామపార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్‌యాదవ్, చిన్నవంగర అధ్యక్షుడు విజయపాల్‌రెడ్డి, పెద్దవంగర మండలకేంద్రంలో బొనగిరి లింగమూర్తి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ ఎన్.సుధాకర్‌రావుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఇంకా చేసేది ఉందని మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. అంతేకాకుండా కేసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు ప్రజాధరణ ఎక్కువగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, శ్రీరామ్‌సుధీర్, పాలకుర్తి యాదగిరిరావు, కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, సునీల్‌రెడ్డి, సోమారెడ్డి, జలగం శేఖర్, శ్రీరామ్ సంజయ్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

మహబూబాబాద్,నవంబర్22,ప్రభాతవార్త



త్వరలో జరుగబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతా వరణంలో జరిగేలా చూడాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి జిల్లాల ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటి ల్‌తో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల్లో నిర్వహించే విధులు, తీసుకుంటున్న చర్యలు, ఏర్పాటు చేస్తున్న బందోబస్తుపై సమీక్షించారు. పోలింగ్ బూత్ వద్ద పోలీస్ బందోబస్తు వివరాలపై చర్చించారు. అనంతరం లాంగ్‌పెండింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో జిల్లా నుండి అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ బాలాజీ, వరప్రసాద్, ఎలక్షన్ సెల్, ఐటిసెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, డి.సి.ఆర్.బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పోస్టల్ బ్యాలెట్‌ల వెరిఫికేషన్

**రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా**

పోచమ్మ మైదాన్,నవంబర్ 22, ప్రభాతవార్త

నిబద్ధతతో ముద్రించిన పోస్టల్ బ్యాలెట్‌లను పరిశీలించాలని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గానికి చెందిన పోస్టల్ బ్యాలెట్ వెరిఫికేషన్ ప్రక్రియను ఆర్ఓ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒరిజినల్ బ్యాలెట్ పేపర్‌ల వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని, ఏమైనా ముద్రణ అచ్చులో తప్పులుంటే వెంటనే సమాచారం అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు ఆనంద్, హాబీబ్, తదితరులు పాల్గొన్నారు.

